నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
ఆదివారం 16, జూన్ 2024




## శ్రీరాముల ప్రసాద్ ను పరామర్శించిన ఎమ్మెల్యే జారే



3 లో..

# పెట్టుబడి దారులదే పెత్తనం

- నానాటికీ దిగజారిపోతున్న దేశ ఆర్థిక స్థితిగతులు
- ప్రభుత్వ రంగ సంస్థలు పతనం
- ప్రొ.యుగల్ రాయలు
- దేశంలో కమ్యూనిస్టులు బలపడితేనే ప్రజలకు సమన్యాయం
- సీతారామ ద్వారా జిల్లాకు సాగునీరు అందించాలి
- ప్రజా సమస్యలు పరిష్కరించకుంటే ప్రశ్నించక మానం
- సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్కె సాబీర్ పాషా




2 లో..




**పాల్వంచ,సూర్య (మేజర్‌న్యూస్) -** ప్రజలచేత ఎన్నోకబడిన పాలకులు దేశాన్ని నవ్వులపాలు చేస్తున్నారని, వారి కనుసన్నల్లో పెట్టుబడి దారులు పెరిగిపోయి పెత్తనం మొదలు పెట్టారని ప్రొ.యుగల్ రాయలు అన్నారు. నరాటి ప్రసాద్, మున్నా లక్ష్మీ కుమారి ప్రిన్సిపల్‌గా వ్యవహరించగా జరుగుతున్న సిపిఐ జిల్లాస్థాయి శిక్షణ తరగతుల్లో భాగంగా చివరి రోజు ఆయన నూతన ఆర్థిక విధానాలు, ప్రభుత్వ రంగ సంస్థల విధ్వంసం అనే అంశంపై మాట్లాడారు. దేశంలో వ్యవస్థ గాడితప్పుతోందని, పేదలు ఇంకా పేదలుగా, సంపన్నలు మరింత సంపన్నులుగా మారుతున్నారని చెప్పారు. సంపద కొందరి చేతుల్లోనే ఉందని, దాని ఫలాలు వారికి మాత్రమే దక్కుతున్నాయని చెప్పారు.

## భద్రాద్రి జిల్లా నూతన కలెక్టర్ గా జితేష్ వి పాటిల్



**కొత్తగూడెం కలెక్టరేట్, సూర్య (మేజర్ న్యూస్)–** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నూతన కలెక్టర్ గా జితేష్ వి పాటిల్ నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. 2016 సంవత్సరం ఐఏఎస్ బ్యాచ్ తెలంగాణ క్యాడర్ చెందిన అయన ప్రస్తుతం కామారెడ్డికలెక్టర్ గా విధులు నిర్వహిస్తూ శనివారం జరిగిన సాదారణ బదిలీలో భాగంగా భద్రాద్రి జిల్లా నూతన కలెక్టర్ గా వచ్చారు.భద్రాద్రి జిల్లా నూతన కలెక్టర్ జితేష్ వి పాటిల్ మహారాష్ట్రలో పుట్టి పెరిగారు. అయన సాంగ్లీలోని వాల్‌చంద్ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ నుండి సివిల్ ఇంజనీరింగ్‌లో తన బ్యాచిలర్ డిగ్రీని పూర్తి చేసారు. న్యూ ఢిల్లీలోని స్కూల్ ఆఫ్ ప్లానింగ్ అండ్ ఆర్కిటెక్చర్ నుండి అర్బన్ ప్లానింగ్‌లో మాస్టర్స్ డిగ్రీని పొందారు.భద్రాద్రి జిల్లాను ప్రగతి పథంలో ముందుకు తీసుకువెళ్లాల్సిన బాధ్యత కలెక్టర్ పై ఉంది.

---

## నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం

-పాదయాత్ర చేపట్టిన మెదరమెట్ల నాగేశ్వరరావు



3 లో..

## షాపులోకి దూసుకెళ్లిన ట్రాక్టర్



2 లో..

# ఇరిగేషన్ అధికారులపై స్థానికులు ఫైర్

**దమ్మపేట సూర్య (మేజర్ న్యూస్) -** ఎన్నో సంవత్సరాలుగా సమస్యగా ఉన్న కామవరపు పుల్లయ్య శాస్త్రి ఇంటి పక్కన గల వంతెన వర్షాకాలంలో పేరంటాల చెరువు అలుగు పడినప్పుడు నీటి అధిక ప్రవాహానికి వంతెన పైనుండి పరిసర ప్రాంతాల ఇళ్లల్లోకి నీరు చేరి నివాసితులు పలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. నేటి వరకు ఆ వంతెన పనులను పగడ్బందీగా చేపట్టడంలో అధికారులు విఫలమయ్యారని చెప్పాలి. ఈ క్రమంలోనే గత ఏడాది వర్షాకాలంలో అధిక వర్షాలు కారణంగా చెరువు కట్ట పూర్తిగా దెబ్బతిని కొట్టుకుపోవడంతో చెరువు కట్ట మరమ్మత్తులకు టెండర్లకు పిలిచి గత నెల రోజుల క్రితం నుండి పనులను మొదలుపెట్టారు.

-మట్టి పనిని నిలిపివేసిన నివాసితులు..



2 లో..

# పెట్టుబడి దారులదే పెత్తనం



యువతకు ఉద్యోగ అవకాశాలు లేక జీవన ప్రమాణాలు దిగజారిపోతున్నాయని, పెద్దపెద్ద చదువులు చదువుకున్న వారు సైతం కొద్దిపాటి జీతాల కోసం కొలువులు చేస్తూ కాలం వెల్లదీస్తున్నారు. దేశభవిష్యత్ యువతపైనే ఆధారపడి ఉందని, అలాంటి యువత బ్రతుకులు గాల్లో దీపాలుగా మారిపోయాయని చెప్పారు. పాలకులు ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటు పరం చేస్తూ దేశ సంపదను కొల్లగొడుతున్నారన్నారు. దేశ ఆర్థిక పరిస్థితులు దిగజారుతున్నాయని, ప్రపంచ ఆర్థిక సూచిలో భారతదేశం అడుగుభాగానికి చేరుతోందని చెప్పారు. అధికారం చేపట్టిన తర్వాత ప్రజా శ్రేయస్సు కోసం ఆలోచించాల్సిన పాలుకులు ప్రతీ అంశానికి రాజకీయాలను ముడిపెట్టడం బాధాకరమని, మత, కుల ఆధారంగా పాలుకులు పావులు కదుపుతున్నారని, బడుగులు, బలహీలు బ్రతికే పరిస్థితి లేదన్నారు. పేదల నుండి ముక్కు పిండి వసూళ్లు చేస్తూ అయిన వారికి కోటాను కోట్ల రుణ మాఫీలు చేస్తున్నారని ప్రజాధనాన్ని ధారాదత్తం చేస్తున్నారని తెలిపారు. అనంతరం సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్కె సాబీర్‌పాషా మాట్లాడుతూ దేశం భవిష్యత్తుకు కమ్యూనిస్టుల అవసరం ఉందని మేధావులు ఒప్పుకుంటున్నారని, కమ్యూనిస్టులు దేశంలో బలపడితేనే ప్రజలకు సమన్యాయం జరుగుతుందన్నారు.మతం పేరిట రాజకీయాలు సరైనవి కావని దేశ ప్రజలు చెప్పకనే చెప్పారని, దేశంలో బిజెపికి 400 లకు పైగా సీట్లు వస్తాయని భావించినప్పటికీ చతికల పడ్డారని, మతాధరంగా చేసే రాజకీయాలు తాత్కాలికమే అని అన్నారు. దేశ ప్రజలకు అభివృద్ధి అవసరమని, మత రాజకీయాలు అవసరం లేదని చెప్పారు. ప్రజలు ఇచ్చిన తీర్పుతోనైనా కేంద్రప్రభుత్వ వైఖరిలో మార్పు తెచ్చుకుని సరైన పాలన సాగించాలన్నారు. సబ్కా సాత్ సబ్కా వికాస్ అనే నినాదాన్ని పదేపదే చెప్పే మోడి ఆచరణలో మాత్రం సొంత ఎజెండాను పాటిస్తూ కార్పోరేట్లకు కొమ్ముకాస్తున్నారని మండిపడ్డారు. సీతారామ ప్రాజెక్టు ప్రస్తుత డిజైన్ జిల్లాకు పెద్దగా ఒరిగిందేమీ లేదని, ఈ పాలకులైనా దాని డిజైన్ మార్చి పంట పొలాలకు గోదావరి జలాలు అందించాలన్నారు. గత పాలకుల వైఫల్యంతో అనేక సమస్యలు తిష్టవేసి ఉన్నాయని, వాటిని ఈ ప్రభుత్వం దృష్టికి తీసుకొస్తామని, సమస్యలు పరిష్కరించకుంటే ప్రశ్నించక మానమన్నారు. ఈ శిక్షణా తరగతుల్లో రాష్ట్రకార్యవర్గ సభ్యులు బొల్లోజు అయోధ్య, రాష్ట్రసమితి సభ్యులు ముత్యాల విశ్వనాథం, జిల్లా కార్యవర్గ సభ్యులు ఏపూరి బ్రహ్మం, సరెడ్డి పుల్లారెడ్డి, ఎసి సలీం, చంద్రగిరి శ్రీనివాసరావు, కమటం వెంకటేశ్వరరావు, చలిగంటి శ్రీనివాస్, రేసు ఎల్లయ్య, చంద్ర నరేంద్రకుమార్, దేవరకొండ శంకర్, మండల, పట్టణ కార్యదర్శులు వీశంశెట్టి పూర్ణచంద్రరావు, అడుమిల్లి సాయిబాబా, గుండెపిన్ని వెంకటేశ్వరరావు, భుక్యా ధస్రు, డి సుధాకర్, పద్మానాభరాజు, గుగులోత్ రామచందర్, బంధం నాగయ్య, బొర్రా కేశవులు, జి. రామకృష్ణ, ఉయికే నారాయణ, ఎండి యూసఫ్, పి సతీష్, ధర్మ, వాగబోయిన రమేష్, అనంతనేని సురేష్, మువ్వ వెంకటేశ్వరరావు, జిల్లా సమితి సభ్యులు, ప్రజా సంఘాల బాధ్యులు పాల్గొన్నారు.

# ఇరిగేషన్ అధికారులపై స్థానికులు ఫైర్.





ఈ దిశలోనే చెరువు కట్టకు మట్టి పోసిన అనంతరం శనివారం కామవరపు పుల్లయ్య శాస్త్రి ఇంటి పక్కన ఉన్న వంతెన వద్దకు మట్టిని పోస్తున్న క్రమంలో ఆ ప్రాంతా నివాసితులు మట్టితోలకాలను అడ్డుకున్నారు. వంతెన కాలువను పూర్తిగా శుభ్రం చేసిన అనంతరం మట్టిని పోసి పగటిబందీగా సమస్యను పరిష్కరించాలని కాలువ పక్కన నివాసితులు అనడంతో అక్కడున్న ఇరిగేషన్ అధికారికి నివాసితులకు మధ్య వాగ్వివాదం జరిగింది. చాలా కాలం నుండి సమస్యగా ఉన్న పనులను తూతూ మంత్రంగా పనులను కానిచ్చి ఎలా వెళతారని స్థానికులు అధికారిని నిలదీశారు. కాలువ పక్కన ఇల్లు ఎవరు ఎందుకు కట్టుకున్నారు అని అధికారి దురుసుగా జవాబు ఇవ్వటంతో స్థానికులు అధికారిపై ఫైర్ అయ్యారు. నాసిరకం పనులు కాకుండా నాణ్యమైన మట్టిని వంతెనకు ఇరువైపుల పోసి వర్షాకాలంలో నీళ్లు నివాసాలలోకి రాకుండా పగడ్బందీగా పనులను చేపట్టాలని లేనిపక్షంలో ఇక్కడ మట్టి పోయడానికి స్థానికులు నిరాకరించడంతో మట్టి పనులు ఆపివేసి అధికారులు అక్కడ నుంచి వెళ్లిపోయారు. ప్రతి సంవత్సరం వర్షాకాలంలో నివాసాలలోకి వర్షపు నీరు చేరి నివాసాలు ఖాళీ చేసి ఆ ప్రాంతవాసులు ఇబ్బందులు ఎదుర్కొంటున్న దిశలో వేద పండితులు, దైవజ్ఞ, కామవరపు విజయ మారుతి శర్మ నివాసతుల బాగోగులు చూసుకొని వారికి అన్ని విధాల సహాయ సహకారాలు అందించటం తో పాటు వారి నివాసాల నుండి వర్షపు నీరు తగ్గేవరకు వారికి భోజన సదుపాయాలు కల్పించి అన్నివేళలా అండదండగా ఉంటున్నారు. కాలువ పనులను మెరుగుపరిచి ఆ ప్రాంత నివాసితుల సమస్యను పరిష్కరించలని కోరుతున్నారు.

# వినాయకపురం పిహెచ్‌సికి నూతన అంబులెన్స్ ఏర్పాటు




**-ప్రారంభించిన ఎమ్మెల్యే జారె ఆదినారాయణ**
**-ప్రజలకు మెరుగైన వైద్య సేవలు**

అశ్వారావుపేట సూర్య, (మేజర్‌న్యూస్)-తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గ్రామీణ ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్య సేవలు కల్పించేందుకు నిరంతరం కృషిచేస్తుందని స్థానిక ఎమ్మెల్యే జారె ఆదినారాయణ పేర్కొన్నారు. మండల పరిధిలోని వినాయకపురం ప్రభుత్వ ప్రాధమిక ఆరోగ్య కేంద్రంలో ప్రభుత్వం ఏర్పాటు చేసిన నూతన అంబులెన్స్‌ను జారె ఆదినారాయణ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జారె మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఈ ప్రాంత ప్రజల సౌకర్యార్థం పిహెచ్‌సికి అంబులెన్స్ కేటాయించడం పట్ల ప్రభుత్వానికి, సంబంధిత మంత్రులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ క్రమంలో వైద్యశాలను పరిశీలించిన ఎమ్మెల్యే జారె హాస్పిటల్‌లో రోగులకు అందజేస్తున్న ఆరోగ్య సేవలు, సిబ్బంది ద్వారా అందుతున్న సేవల గురించి తెలుసుకున్నారు. ఇదే క్రమంలో వైద్యశాలలో వసతులను పరిశీలించారు. రోగులు ఇబ్బంది పడకుండా మెరుగైన వైద్య సేవలు అందించాలని ఎటువంటి ఇబ్బందులు వచ్చినా తనకు వెంటనే తెలిపితే సంబంధిత అధికారులతో మాట్లాడి వెంటనే పరిష్కరిస్తానని తెలిపారు. అంతే కాకుండా ప్రభుత్వం పేదలకు నాణ్యమైన వైద్యం అందించేందుకు గాను వైద్యశాలల్లో అన్ని వసతులు కల్పిస్తుందని వీటిని ప్రతీ ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ



కార్యక్రమంలో వైద్యాధికారులు, హాస్పిటల్ సిబ్బంది, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# షాపులోకి దూసుకెళ్లిన ట్రాక్టర్

అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్)- షాపులోకి ట్రాక్టర్ దూసుకెల్లడంతో ఇద్దరు వ్యక్తులకు స్వల్ప గాయాలు, రెండు బైకులకు నష్టం జరిగిన సంఘటన శనివారం మండలంలో జరిగింది. బాధితులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. అన్నపురెడ్డిపల్లి ప్రధాన సెంటర్లో పెంట్లం గ్రామానికి చెందిన ట్రాక్టర్ను ములకలపల్లి మండలం గుట్టగూడెం గ్రామానికి చెందిన ట్రాక్టర్ డ్రైవర్ అతిగా మద్యం సేవించి ట్రాక్టర్ నడవడంతో అదుపుతప్పి షాపులోకి దూసుకెళ్లింది. ఈ ఘటనలో రెండు బైకులను తొక్కుకుంటూ దూసుకెళ్లిందని ఇద్దరు వ్యక్తులకు స్వల్ప గాయాలయ్యాని బాధితులు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా సంఘటన స్థలానికి అన్నపురెడ్డిపల్లి పోలీసులు చేరుకొని విచారణ చేపట్టి ట్రాక్టర్ డ్రైవర్ సవలం చందును అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసినట్లు ఎస్సై చంద్రశేఖర్ తెలిపారు.



# ఇల్లందులో ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క జన్మదిన వేడుకలు





ఇల్లందు, సూర్య (మేజర్‌న్యూస్)– తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క జన్మదిన వేడుకలను ఇల్లందు పట్టణ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా గవర్నమెంట్ ఆసుపత్రి లోని రోగులకు పళ్ళు,రొట్టెలు పంపిణీ చేశారు. అనంతరం పార్టీ కార్యాలయంలో జరిగిన వేడుకల్లో జిల్లా కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఎండి ఖాజా గౌస్ మొయినుద్దీన్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు దొడ్డదానియల్ లు మాట్లాడుతూ గత సార్వత్రిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం అహర్నిశలు కృషి చేసినటువంటి ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క జన్మదిన వేడుకలను జరుపుకోవడం ఎంతో సంతోషకరంగా ఉందని వారన్నారు. ఎల్లవేళలా ప్రజా సేవలో నిమగ్నమై ఆయురారోగ్యాలతో ఉండాలని వారు ఈ సందర్భంగా ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు ఎల్ కృష్ణ, పట్టణ కార్యదర్శి ఎంఎస్ జాఫర్, కమల్ కోరి,ఎండి శంషుద్దీన్, ఎండి అక్తార్, ఈశ్వర్ గౌడ్, బోళ్ల వెంకట సాగర్, పర్రె శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## పామాయిల్ అడ్వైజరీ కమిటీలో ఎమ్మెల్యే జారే కు అవకాశం కల్పించాలి

**–పామాయిల్ సొసైటీ నాయకులు**



దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్) – పామాయిల్ అడ్వైజరీ కమిటీలో అశ్వరావుపేట నియోజకవర్గ శాసనసభ్యులు జారే ఆదినారాయణ కు అవకాశం కల్పించాలని పామాయిల్ గ్రోవెర్స్ సొసైటీ నాయకులు మహేశ్వర్ రెడ్డి, పుల్లయ్య, ధారా తాతారావు లు శనివారం ప్రభుత్వాన్ని కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అశ్వరావుపేట నియోజకవర్గంలో అత్యధికంగా పామాయిల్ పంట సాగు చేస్తున్న రైతుల సమస్యల పరిష్కారానికి నియోజకవర్గ శాసనసభ్యులు జారే ఆదినారాయణ అడ్వైజరీ కమిటీలో ఉండటం చేత రైతుల సమస్యల పరిష్కారానికి సులువు అవుతుందన్నారు. ఈ క్రమంలోనే నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో పామాయిల్ పంట సాగు చేసే రైతులు అధికంగా ఉన్నారని ఏజెన్సీ ప్రాంతం కావడం చేత గిరిజన రైతులకు కూడా పామాయిల్ పంట సాగుపై దృష్టి సారిస్తున్నారన్నారు. ఈ దిశలోనే రైతుల సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడం కోసం అడ్వైజరీ కమిటీలో ఎమ్మెల్యే జారి ఆదినానికి అవకాశం కల్పించాల్సిందిగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావులకు వినతి పత్రాలను అందించున్నామని తెలిపారు.

## నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం

**–పాదయాత్ర చేపట్టిన మెదరమెట్ల నాగేశ్వరరావు**

అశ్వాపురం,సూర్య (మేజర్‌న్యూస్) – ఆంధ్రరాష్ట్రంలో నారా చంద్రబాబునాయుడు 2024లో ముఖ్యమంత్రిగా గెలిచిన సందర్భంగా మేదరమెట్ల నాగేశ్వరరావు మణుగూరు నుండి విజయవాడ వరకు పాదయాత్ర చేపట్టారు. ఇటీవల జరిగిన ఆంధ్ర ప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికలలో ఆంధ్ర ప్రజలు 175 గాను 164 అసెంబ్లీ స్థానాల్లో అత్యధికంగా గెలిపించుకొని ఈనెల 12వ. తారీఖున విజయవాడలో నాలుగవసారి ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా శనివారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక నియోజకవర్గం మణుగూరు మండల తెలుగుదేశం పార్టీ నాయకులు మేదరమెట్ల నాగేశ్వరరావు మణుగూరు నుండి విజయవాడ వరకు పాదయాత్ర చేపట్టారు. అశ్వాపురం మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు తుళ్లూరి ప్రకాష్ ఆధ్వర్యంలో పాదయాత్రలో పాల్గొని చింత్రియాల క్రాస్ రోడ్ వరకు పాదయాత్ర చేసి వీడ్కోలు పలికారు. ఈ కార్యక్రమంలో అశ్వాపురం మండల టిడిపి నాయకులు రాయల భాస్కర్, హెూమ్ నీడ్స్ సత్యనారాయణ, టిడిపి వాసు, గడిపూడి రవిశంకర్, ఉడతాని బాబురావు, తుళ్లూరి రమేష్, ఉండవల్లి పుల్లారావు తదితరులు పాల్గొన్నారు.



## ప్రజా సమస్యల పరిష్కారంలో ఎమ్మెల్యే జారే ఆదినారాయణ ప్రజాపాలన





దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్) – ఆపదలో ఉన్న వారిని అక్కున చేర్చుకుంటూ... ప్రజా సమస్యల పరిష్కారంలో ముందుకు సాగుతూ ప్రజా పాలన నిర్వహిస్తున్నారు అశ్వరావుపేట నియోజకవర్గ శాసనసభ్యులు జారే ఆదినారాయణ. ప్రతిరోజు ఉదయం సమస్యల పరిష్కారానికి గండుగలపల్లి గ్రామంలోని ఎమ్మెల్యే జారే క్యాంపు కార్యాలయం వద్దకు బారులు తీరుతున్న నియోజకవర్గ ప్రజలకు నేనున్నానంటూ అభయమందిస్తూ ప్రజల సమస్యలను వింటూ.. పరిష్కారాలకు సంబంధిత అధికారులను ఆదేశిస్తూ సమస్యల పరిష్కారం కోసం నిత్యం కృషివలుడై.. పలు సమస్యలతో వచ్చిన ప్రజలను ఓదారుస్తూ సమస్యల పరిష్కార దిశగా సాగుతున్నారు. అనారోగ్య సమస్యలతో అడుగిడిన పేద ప్రజల కోసం పెద్ద ఆసుపత్రుల యాజమాన్యాలతో నేరుగా ఆయనే మాట్లాడి అనారోగ్య సమస్యల నుండి ఆరోగ్యం కుదుటపడే వరకు అన్ని విధాల ఆదుకునే ఎమ్మెల్యే జారే ఆదినారాయణ నాటి నుండి నేటి వరకు ప్రజాక్షేత్రంలో ఉండి ప్రజా సమస్యల పరిష్కారానికి నడుంబిగిస్తున్నారు. ఎమ్మెల్యే జారే ఆదినారాయణ అంటే ప్రజా సేవకుడిగా, ప్రజా నాయకుడిగా పేరు సంపాదించిన జారే ఆదినారాయణ నిత్యం ప్రజా సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తూ ఉండటంతో నియోజకవర్గ ప్రజలు భరోసాతో ఆయన ఇంటి తలుపు తడుతున్నారు. గతంలో ఆయన తెలిపిన విధంగానే ప్రజలలోనే ఉంటూ, ప్రజలతోనే తింటూ.. ప్రజా పాలన కొనసాగిస్తున్నారు.



## ఘనంగా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క జన్మదిన వేడుకలు..



అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్)– మండల కేంద్రంలోని ప్రధాన సెంటర్లో శనివారం మండల అధ్యక్షులు వనమా గాంధీ ఆధ్వర్యంలో రాష్ట్ర డిప్యూటీ సీఎం, రాష్ట్ర ఆర్థిక– విద్యుత్ శాఖ మంత్రి భట్టి విక్రమార్కమల్లు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. తొలుత ఆయన మండల కేంద్రంలో ఉన్న శ్రీదేవి భూదేవి సమేత శ్రీ బాలాజీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో భట్టి జన్మదినాని పురస్కరించుకొని స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పర్సా వెంకటేశ్వరావు, దోసపాటి రాంబాబు, ఇనుగంటి ప్రసాద్, ఇనపనూరి జమలయ్య, భూక్యా చెన్నయ్య, కల్లోజు నర్సింహ, రుంజా శ్రీను, వేముల సత్యనారాయణ, వనమా పూర్ణచంద్రరావు, షేక్ మునఫ్, మద్ది కొమరయ్య, చిలుకూరి శ్రీనివాసరెడ్డి, మహిళా నాయకులు బోడ పద్మ, రుంజా బుచ్చమ్మ, , కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా శ్రీ బాలాజీ కళ్యాణం..



అన్నపురెడ్డిపల్లి, సూర్య(మేజర్‌న్యూస్) – మండల కేంద్రంలోని శ్రీదేవి భూదేవి సమేత శ్రీ బాలాజీ వేంకటేశ్వర స్వామి దేవస్థానంలో శనివారం బాలాజీ కళ్యాణం వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా ఉదయం నుంచి స్వామివారికి సుప్రభాత సేవ, అభిషేకం, పుష్పార్చన, అష్టోత్తరం, గోత్రనామార్చన కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ మేనేజర్ పాకల వెంకటరమణ పర్యవేక్షణలో ఆలయ ప్రధాన అర్చకులు ప్రతాపురం ప్రసాదాచార్యులు శ్రీదేవి భూదేవితో బాలాజీ వేంకటేశ్వర స్వామి కళ్యాణాన్ని సంప్రదాయ రీతిలో, మంగళ వాయిద్యాలు, వేదమంత్రాలతో జరిపించారు. స్వామివారి కళ్యాణం తిలకించేందుకు చుట్టుపక్కల గ్రామాలు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. కళ్యాణం అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలను అందజేశారు.

## శ్రీరాముల ప్రసాద్ ను పరామర్శించిన ఎమ్మెల్యే జారే

దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్ ) – మండల పరిధిలోని మల్కారం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు శ్రీరాముల ప్రసాద్‌ను అశ్వరావుపేట నియోజకవర్గ శాసనసభ్యులు జారే ఆదినారాయణ శనివారం ఆయన నివాసంలో పరామర్శించారు. ఇటీవల కంటి ఆపరేషన్ చేయించుకొని ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న శ్రీరాముల ప్రసాద్ ను కలిసి ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. కంటికి సంబంధించిన ఆపరేషన్ కాబట్టి విశ్రాంతి తీసుకోవడం అవసరమని తెలిపారు. పరామర్శించిన వారిలో ఎంపీపీ సోయం ప్రసాద్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మద్దిశెట్టి సత్యప్రసాద్, స్థానిక నాయకులు పాల్గొన్నారు.



# పేటలో పామాయిల్ రైతు సంఘ రాష్ట్ర సదస్సు





**-పామాయిల్ బోర్డు ఏర్పాటు చేయాలి**

అశ్వారావుపేట సూర్య, (మేజర్‌న్యూస్)- అశ్వారావుపేట ప్రాంతంలో పామాయిల్ బోర్డు ఏర్పాటు చేయాలని ఎఐకెఎస్ కేంద్ర కమిటి సభ్యులు జూలకంటి రంగారెడ్డి పేర్కొన్నారు. శనివారం నియోజకవర్గ కేంద్రమైన అశ్వారావుపేటలో లహరీ గ్రాండ్ ఫంక్షన్ హాల్‌లో తెలంగాణ పామాయిల్ రైతు సంఘ రాష్ట్ర సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో పామాయిల్ సాగు, యాజమాన్య పద్ధతులపై అవగాహన, మద్దతు ధరలపై చర్చించారు. ఈ క్రమంలో జూలకంటి మాట్లాడుతూ ఈ ప్రాంతంలో అధిక శాతంలో పామాయిల్ పంట రైతులు సాగు చేస్తున్న నేపధ్యంలో రైతులకు ఉపయోగ పడే విధంగా పామాయిల్ బోర్డు ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పాలకులు మారుతున్న పామాయిల్ రైతుల కష్టాలు, సమస్యలు పరిష్కారం కావడం లేదని అన్నారు. దేశ సంపదకు మూలం రైతులు, శ్రామికులే అని వీరికి అనుగుణంగా ప్రభుత్వాలు చట్టాలు తీసుకు రావాలన్నారు. ఫెడరేషన్ పేరుతో పామాయిల్ సొమ్మును కొందరు గెద్దల్లా తన్నుకుపోతున్నారని పేర్కొన్నారు. పామాయిల్‌కు మద్దతు ధర వచ్చే వరకూ పోరాడాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి సాగర్, పోతినేని సుదర్శన్, కొక్కెరపాటి పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## వ్యాపారస్థులు అప్రమత్తంగా ఉండాలి



అశ్వారావుపేట సూర్య, మేజర్‌న్యూస్)- ఫేక్ కాల్స్ పట్ల వ్యాపారస్థులు అప్రమత్తంగా ఉండాలని సిఐ జితేందర్ రెడ్డి సూచించారు. శనివారం స్థానిక స్టేషన్‌లో ఆయన మాట్లాడుతూ పట్టణంలోని వ్యాపారస్థులకు ప్రభుత్వ అధికారులం అంటూ, ఫుడ్ సేఫ్టీ డిపార్ట్‌మెంట్ వారిమి అంటూ కాల్స్ చేసి లైసెన్సుల గురించి మాట్లాడి డబ్బులు డిమాండ్ చేస్తున్నట్లు మా దృష్టికి వచ్చిందని అన్నారు. ఈ క్రమంలో వ్యాపారులు ఫేక్ కాల్స్‌ని నమ్మి భయభ్రాంతులకు గురి కావొద్దని పేర్కొన్నారు. ఎవరికైనా కాల్స్ వచ్చి డబ్బులు డిమాండ్ చేసినట్లయితే వెంటనే పోలీస్‌లకు సమాచారం ఇవ్వాలని, నిబంధనలకు అనుగుణంగా వ్యాపారస్థులు తగు లైసెన్సులు పొందాలని పేర్కొన్నారు.

## బలహీన వర్గాల అభివృద్ధి కోసం కృషి చేస్తున్న మహోన్నత నేత భట్టి విక్రమార్క

**- డిసిఎంఎస్ చైర్మన్ కొత్వాల**



పాల్వంచ,సూర్య(మేజర్ న్యూస్)- తెలంగాణా రాష్ట్రంలో పేద, బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం కృషి చేస్తున్న మహోన్నత నేత భట్టి విక్రమార్క అని డిసిఎంఎస్ చైర్మన్, జిల్లా కాంగ్రెస్ నాయకులు కొత్వాల శ్రీనివాసరావు అన్నారు.రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క జన్మదినం సందర్బంగా శనివారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. రెవిన్యూ శాఖా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కొత్వాల కేక్ కట్ చేసి భట్టి విక్రమార్క కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. స్వీట్లు పంచి పెట్టారు. ఈ సందర్బంగా కొత్వాల మాట్లాడుతూ భట్టి తనకున్న అపార అనుభవంతో తెలంగాణా ప్రభుత్వంలో అనేక పధకాలకు రూపకల్పన చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో పాల్వంచ జడ్పీటీసీ బరపటి వాసుదేవరావు, మాజీ జడ్పీటీసీ యర్రంశెట్టి ముత్తయ్య, కాంగ్రెస్ నాయకులు కాల్వ భాస్కర్ రావు, దొప్పలపూడి సురేష్, కనగాల నారాయణ, వై . వెంకటేశ్వర్లు, కాపర్తి వెంకటాచారి, కిలారు నాగమల్లేశ్వరరావు, పులి సత్యనారాయణ, కందుకూరి రాము, వాసుమల్ల సుందర్ రావు, శనగా రామ చందర్ రావు, పాబోలు నాగేశ్వరరావు, ఎస్ కే . చాంద్ పాషా, సూర్య కిరణ్, వజ్జల రాము, పైడిపల్లి మహేష్, శిరసాని రమణ, మాలోత్ కోటి నాయక్, ఉండేటి శాంతి వర్ధన్, సందు ప్రభాకర్, కొత్తపల్లి రవి, మస్నా శ్రీనివాసరావు, సోమేష్ గౌడ్, బొల్లెపోగు రామ కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## ప్రీ స్కూల్ విద్యను ప్రతి ఒక్కరు ఉపయోగించేకోవాలి

**- కౌన్సిలర్ సత్యభామ**




కొత్తగూడెం టౌన్,సూర్య (మేజర్‌న్యూస్)- ప్రీ స్కూల్ విద్యను ప్రతి ఒక్కరు ఉపయోగించేకోవాలని కౌన్సిలర్ సత్యభామ పేర్కొన్నారు. శనివారం ఐసీడీఎస్ అంగన్వాడీ బడిబాట కార్యక్రమం లో భాగంగా 24వ వార్డులో ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ బడిబాట కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వార్డు కౌన్సిలర్ సత్యభామ హాజరయ్యారు. వార్డ్ లో గల 3 నుండి 6 సవత్సరాలలోపు పిల్లలను అంగన్వాడీ కేంద్రంలో చేర్పించాలని తల్లులకు చెప్పడం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాలలో ప్రీ స్కూల్ మెటీరియల్, ప్రి స్కూల్ ఎల్ కె జి, యు కె జి విద్యార్థులకు పుస్తకాలతో ఆటపాటలతో కూడిన విద్యను అందిస్తున్నారన్నారు. ఈ అవకాశాన్ని తల్లిదండ్రులు ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని, అంగన్వాడీ కేంద్రాలలో అందించే పౌష్టికాహారం తీసుకోవాలని కోరారు. అంగన్వాడీ సెక్టార్ సూపర్వైజర్ శారద మాట్లాడుతూ ప్రి స్కూల్ సిలబస్ లో మార్పులు జరగాయని ప్రి స్కూల్ కు వచ్చే పిల్లలకు యూనిఫాం కూడా త్వరలోనే వస్తాయని తెలిపారు. అదే విదంగా చైల్డ్ లైన్ లలిత మాట్లాడుతూ 3సంవత్సరాలనుండి ఉన్న చిన్న పిల్లలు స్కూల్ లో చదవాలని ఆడపిల్లలకు గుడ్ టచ్ బ్యాడ్ టచ్ గురించి ఏదైనా సమస్య వస్తే 1098 టోల్ ఫ్రీ నెంబర్ కు కాల్ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్స్ జుబెదా, సుజాత, రాజమణి, గౌసియా,హెల్పర్స్ సుజాత, త్రివేణి, మల్లీశ్వరి, తల్లులు పాల్గొన్నారు.

## బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన అందరి బాధ్యత

**-కొత్తగూడెం బార్ అసోసియేషన్ అధ్యక్షుడు లక్కినేని సత్యనారాయణ**




చుంచుపల్లి, సూర్య(మేజర్ న్యూస్)- బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన అందరి సామాజిక బాధ్యత అని దీనిపైన ప్రజలకు అవగాహన తీసుకురావడానికి ప్రతి సంవత్సరం జూన్ 12వ తేదీన ప్రపంచ బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన దినోత్సవంను జరుపుకోవడం జరుగుతుందని కొత్తగూడెం బార్ అసోసియేషన్ అధ్యక్షుడు లక్కినేని సత్యనారాయణ అన్నారు. శనివారం జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ, భద్రాద్రి కొత్తగూడెం ఆధ్వర్యంలో చుంచుపల్లి ప్రభుత్వ పాఠశాలలో జరిగిన న్యాయ చైతన్య కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగ పాల్గొని ప్రసంగించారు. పేదరికం, ఆర్థిక ఇబ్బందుల వలన చాలామంది పిల్లలు చదువులు మధ్యలో మానేసి ఇటుక బట్టీలలో పరిశ్రమలలో బేకరీ షాపులలో పనిచేస్తున్నారని అలాంటి వారిని గుర్తించి వారి సమస్యలను తెలుసుకుని బడిలో చేర్పించాలని తెలిపారు. ప్రమాదకరవృత్తులలో పనిచేయడం వలన వారు శారీరకంగా, మానసికంగా ఇబ్బందులు ఎదుర్కొంటారన్నారు. బాల కార్మికులతో వెట్టి చాకిరీ చేయించడం చట్టరీత్యా నేరమన్నారు. బాలల పట్ల అనుచితంగా వ్యవహరిస్తూ వారి పేదరికాన్ని ఆసరాగా చేసుకునే వారిని నిలువరించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు మెండు రాజమల్లు, కాసాని రమేష్, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు వసంతలక్ష్మి, సంధ్యారాణి, ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.



## నాగుపల్లిలో ఆరుగురు పేకాట రాయుళ్లు అరెస్ట్

**-రూ 12,140 లు,8 ద్విచక్ర వాహనాలు స్వాధీనం**




దమ్మపేట, సూర్య (మేజర్‌న్యూస్)- మండల పరిధిలోని నాగుపల్లి గ్రామ శివారులో పేకాట ఆడుతున్న ఆరుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నట్లు స్థానిక ఎస్సై సాయి కిషోర్ రెడ్డి శనివారం తెలిపారు. ఈ సంఘటనకు సంబంధించి ఆయన పూర్తి వివరాలు తెలియజేస్తూ నాగుపల్లి గ్రామ శివారులో పేకాట ఆడుతున్నారని సమాచారం తెలుసుకొని పేకాట స్థావరంపై దాడి చేసి పేకాట ఆడుతున్న ఆరుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు. వారి వద్ద నుండి రూ 12,140లను, 8 ద్విచక్ర వాహనాలను స్వాధీనపరచుకున్నట్లు ఎస్సై కిషోర్ రెడ్డి తెలిపారు. ఈ క్రమంలోనే పేకాట ఆడుతున్న పేకాట రాయుళ్ల పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

# గద్దల రమేష్ ని అభినందించిన మంత్రి పొంగులేటి



పాల్వంచ,సూర్య(మేజర్ న్యూస్)- రెవెన్యూ గృహ నిర్మాణం సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పాల్వంచ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మాజీ సర్పంచ్ గద్దల రమేష్ ను అభినందించారు. శనివారము హైదరాబాదులోని బంజర హిల్స్ రెవెన్యూ మినిస్టర్ కోటర్స్ లో కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు ఎడవల్లి కృష్ణ తో పాటు గద్దల రమేష్ మర్యాదపూర్వకంగా కలిసి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛం అందించారు. ఈ సందర్భంగా ఖమ్మం పార్లమెంటు అభ్యర్థి రామ సహాయం రఘురాం రెడ్డి గెలుపు కోసం పాల్వంచ మండల వ్యాప్తంగా ప్రతి గ్రామంలోని రామ సహాయం రఘురాం రెడ్డి గెలిపే ధ్యేయంగా ఎడవల్లి కృష్ణ తో కలిసి పాల్వంచ మండలంలో భారీ మెజార్టీ రావడానికి కృషి చేసిన సందర్భంగా అభినందించారు. రఘురాం రెడ్డి గెలుపు కోసం గద్దల రమేష్ తో పాటు పార్టీ కోసం కష్టపడ్డ ప్రతి ఒక్కరిని గుర్తుపెట్టుకుంటానన్నారు. అలాగే ఎమ్మెల్సీ ఎన్నికల్లో విజయం సాధించిన తీన్మార్ మల్లన్న గెలుపు కోసం కృషి చేసిన గద్దల రమేష్ ను అభినందించారు.

# ఘనంగా డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క జన్మదిన వేడుకలు



**చింతకాని సూర్య మేజర్ న్యూస్ :** తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి వర్యులు, రాష్ట్ర ఆర్థిక ,విద్యుత్ శాఖ మంత్రి వర్యులు మల్లు భట్టి విక్రమార్క జన్మదినాన్ని మండల కాంగ్రెస్ నాయకులు ఆధ్వర్యంలో గ్రామ గ్రామాన ఘనంగా నిర్వహించారు. మండల పరిధిలోని నాగులవంచ గ్రామంలో పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో భట్టి విక్రమార్క జన్మదిన పురస్కరించుకొని రక్తదానం చేయడంతో పాటు కేక్ కట్ చేసి స్వీట్లు పంచుకున్నారు. నాగులవంచ తో పాటు గాంధీనగర్ , పందిళ్ళపల్లి చింతకాని, లచ్చగూడెం చిన్న మండవ సీతంపేట కొదుమూరు, రామకృష్ణాపురం, ప్రొద్దుటూరు, పాతర్లపాడు, గ్రామాల్లో భట్టి విక్రమార్క జన్మదిన వేడుకలను నిర్వహించారు. చింతకాని ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో పాత్రికేయులు కేక్ కట్ చేసి భట్టి విక్రమార్క జన్మదిన ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో డిసిసి అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, పార్టీ మండల అధ్యక్షుడు అంబటి వెంకటేశ్వరరావు, మండల నాయకులు మడుపల్లి భాస్కర్, కన్నబోయిన గోపి ,మొక్క శేఖర్ గౌడ్, బందెల నాగార్జున ,నెల్లూరి కోటి, కిలారి మనోహర్ బాబు, శేఖర్ రెడ్డి, మహిళా కాంగ్రెస్ మండల అధ్యక్షురాలు తోటకూరి ప్రగతి కార్యకర్తలు, మండల ప్రజలు పాల్గొన్నారు.

# వైరా గ్రేట్ విజన్ క్లబ్ పలుసేవ కార్యక్రమాలు



**వైరాసూర్యమేజర్‌న్యూస్::-**వైరాగ్రేట్ విజన్ క్లబ్ అధ్యక్షురాలు ఉండ్రు వరలక్ష్మి అద్వర్యం లో డిస్టిక్ గవర్నర్ ఆఫిసియల్ విజిట్ సంద ర్భంగా లయన్ సిహెచ్ వి.శివప్రసాద్.గ్రేట్ విజన్ క్లబ్ ని సందర్శించి ఇప్పటి వరకు చేసిన సేవ కార్యక్రమాలను పరిశీలించి జిల్లా లోన అనేక మంచి కార్యక్రమాలు చేసారు అని అభినందించారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని వైరా లయన్స్ కంటి హాస్పిటల్ నూతన వాహనమును ప్రారం బించారు. మరియు రోడ్డు పక్కన చిరు వ్యాపారులకు గొడుగులు అందించారు. ఈ కార్యక్రమము లో లయన్స్ కంటి హాస్పిటల్ స్థల దాత లయన్ కాపా గోపాలరావు. జియంటి కోఆర్డినేటర్ ఉండ్రు శ్యామ్ బాబు. ఆర్సీ.లగడపాటి ప్రభాకరరావు తోటకూర శ్రీకాంత్ గంగవరపు కిషన్ వుయ్యూరు రామకృష్ణ జాలా మహాలక్ష్మి కే. గోపి పెనుగొండ ఉపేంద్రరావు. చింతోజు నాగేశ్వరావు సిహెచ్. వెంకటేశ్వరావు అబ్బూరి రమేష్ రాంగోపాల్ పాల్గొన్నారు.

# అన్నం ఫౌండేషన్‌లో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క జన్మదిన వేడుకలు



**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):** డిప్యూటీ సీఎం మల్లు భట్టివిక్రమార్క జన్మదిన వేడు కలు ఖమ్మం జిల్లా వ్యాప్తంగా నిర్వహించారు. ఆయన అభిమానులు, కాంగ్రెస్ శ్రేణులు ఖమ్మం నగరంలో పగడాల కిషోర్ ఆధ్వర్యంలో అన్నం ఫౌండేషన్ లో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.భట్టి విక్రమార్క పుట్టినరోజున ఆనాధలు, వికలాంగులకు భోజనం అందించడం తనకు ఆనందంగా ఉందని కిషోర్ తెలిపారు.తమ అభిమాన నేత మరిన్ని అత్యున్నత పదవులు పొందాలని ఆకాంక్షించారు.భట్టి విక్రమార్క మధిర నియోజకవర్గం ప్రజల సహకారంతో వరసగా నాలుగు సార్లు గెలుపొంది రాష్ట్రానికి ఉప ముఖ్యమంత్రిగా సేవలు అందిస్తున్నారు. భట్టి లాంటి లీడర్లు ఆరుదగా ఉంటారని అలాంటి వారికీ ప్రజలు సహకారం ఎప్పుడు ఉంటుందని ఆయన అన్నారు.భట్టి సతీమణి నందిని కూడా రాజకీయాల్లో అతన్నత పదవులు పొందాలని అయన అభిలాషించారు.ఈకార్యక్రమంలో అన్నం సేవా ఫౌండర్ శ్రీనివాసరావ్ కాంగ్రెస్ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా భట్టి జన్మదిన వేడుకలు





**కల్లూరు సూర్య మేజర్ న్యూస్ జూన్ 15 :** పట్టణంలో ప్రముఖ సౌమ్య మెడికల్ దుకాణం ఎదురుగా డిప్యూటీ సీఎం మల్లు భట్టివిక్రమార్క జన్మదిన వేడుకలను మండల కాంగ్రెస్ పార్టీ కిసాన్ అధ్యక్షులు శీలం బ్రమ్మారెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు ఇజ్జగాని శ్రీలత ల ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ముందుగా వారు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు,కేక్ కట్ చేసి నాయకులకు కార్యకర్తలకు తినిపించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ,ప్రతిపక్ష నేతగా అసెంబ్లీలో పేదల సమస్యల ప్రజా గొంతుకగా ప్రభుత్వం పై పోరాడిన మల్లు భట్టి విక్రమార్క సీఎల్పీ నేతగా పార్టీని కేంద్రంలో, రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి తెచ్చేందుకు వైఎస్ రాజశేఖర్ రెడ్డి బాటలో నడిచి తనదైన పాత్ర పోషించారు. పీపుల్స్ మార్చ్ పేరుతో సుదీర్ఘ పాదయాత్ర చేసి, ప్రజల కష్ట సుఖాలను ఆయన తెలుసుకుంటూ, తామున్నామన్న అభయహస్తం ఇచ్చారు. ఆయన పాదయాత్రతో పాటు,అటు ప్రజల్లో కాంగ్రెస్ పార్టీ పై మరింత నమ్మకాన్ని పెచటంతో పాటు ఇటు పార్టీ శ్రేణుల్లో కూడా ఉత్సాహాన్ని నింపారని వారు అన్నారు.పీపుల్స్ మార్చ్ పేరుతో 2023 మార్చి 16న ,ఆదిలాబాద్ జిల్లాలోని బోథ్ అసెంబ్లీ నియోజకవర్గం నుంచి మధిర వరకు 1360 కిలో మీటర్ల మేర పాదయాత్రలో అన్ని వర్గాల ప్రజలతో మమేకమవుతూ, కష్ట సుఖాలను తెలుసుకుంటూ, కాంగ్రెస్ పార్టీని జనాల్లోకి భట్టి తీసుకెళ్ళి నేడు కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టటంలో భట్టి విక్రమార్క పాదయాత్ర కీలకమన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కిసాన్ మండల అధ్యక్షులు శీలం బ్రమ్మారెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ, మహిళా అధ్యక్షురాలు ఇజ్జగాని శ్రీ లత, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, వనుకూరి నరసింహారెడ్డి, మండల బీ సీ సంఘం అధ్యక్షులు గోసు వెంకటకృష్ణ, కాంగ్రెస్ పార్టీ నాయకులు, యరమల నర్సిరెడ్డి, అయులూరి శ్రీనివాసరెడ్డి, అబ్బూరి కొండయ్య, పుట్టబంతి భద్రాచలం, శీలం కృష్ణ, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# జన హృదయ నేతకు జన్మదిన శుభాకాంక్షలు

## -పమ్మిఅశోక్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు



**వైరా.సూర్యమేజర్ న్యూస్::** భట్టి విక్రమార్క మల్లు జన్మదిన సందర్భంగా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పమ్మి అశోక్ అధ్వర్యంలో కేక్ కట్ చేసి బాణాసంచా కాల్చి పుట్టిన రోజు వేడుకలు వైరా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించడం జరిగినదిఈ సందర్భంగా పమ్మి అశోక్ మాట్లాడుతూ.జనహృదయ నేత బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి తెలంగాణ రాష్ట్ర డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు జన్మదిన శుభాకాంక్షలు.తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి ప్రజా శ్రేయస్సుకై నిరంతరం పరితపించే గొప్ప నాయకుడు ముందుచూపున్న అపర భగీరథుడు మన పట్టు వదలని విక్రమార్కుడు తెలంగాణ రాష్ట్ర దిక్సూచిగా ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి పథంలో నడిపిస్తున్న నాయకత్వం కలిగిన విక్రమార్కుడు పుట్టినరోజు సందర్భంగా వారికి ఆయురారోగ్యాలు కలిగించి సుఖ సంతోషాలతో ఇంకా ఉన్నతమైన శిఖరాలకి ఎదగాలని కోరుకుంటూ భట్టి విక్రమార్క మల్లు పుట్టినరోజు వేడుకలు నిర్వహిస్తున్న ఈ కార్యక్రమంలో వైరా మండల కాంగ్రెస్ అధ్యక్షులు శీలం వెంకట నర్సిరెడ్డి, వైరా మున్సిపాలిటీ చైర్మన్ సూతకాని జైపాల్, పాలేటీ నరసింహరావు, యూత్ కాంగ్రెస్ నాయకులు కొప్పురావూరి శబరినాథ్, శీలం చంద్రశేఖర్ రెడ్డి, బోళ్ళ గంగారావు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బీడీకే రత్నం, చింతనిప్పు మాధవరావు, పెద్దపోలు లక్ష్మయ్య, మిట్టపల్లి నాగి, ధర్నా రాజశేఖర్, కర్నాటి హనుమంతరావు, జవ్వాజి నాగరాజు (ఫ్లెక్స్), బత్తుల శ్రీను, యూత్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు తోటకూర గోపి, తాళ్లూరి శరత్ చౌదరి, పువ్వాళ్ళ రాము, మోదుగు మురళి, బండారు నాగరాజు, వేముల కుమార్, మోదుగు లక్ష్మయ్య, షేక్ రహీమ్ (పండు), షేక్ ఖమ్మం మీరా, షేక్ అఫ్జల్, కొమారనేని కిరణ్, మాడపాటి కిషోర్, గరిడేపల్లి వేంకటేశ్వర్లు, దరావత్ శంకర్ నాయక్, తోటకూర వీరాబాబు, నారవనేని గోపాల్ రావు, వెంకటేశ్వర్లు, రాము, తేజవాత్ రవి, మురళి, షేక్ సైదా, కే. సతీష్, మున్న యాదవ్, రాచబంటి నాగరాజు, ఉబ్బనపల్లి నాగరాజు, ముత్తమల కృష్ణ, కుదురుపాక శ్రీహరి, నాగరాజు, పండు, రవి పాల్గొన్నారు.

# గొల్లపుడివృద్ధాశ్రమంలో"భట్టీ" పుట్టినరోజు వేడుకలు



**వైరా సూర్యరూరల్ న్యూస్::** తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క పుట్టినరోజు సందర్భంగా గొల్లపూడిలో వృద్ధుల ఆశ్రమంలో వారికి పండ్లు రొట్టెలు పంచిపెట్టే కార్యక్రమం గొల్లపూడి గ్రామంలో షేక్ సైదా.మరియు మిట్టపల్లి సతీష్. ఆధ్వర్యంలో జరిగింది ఈ కార్యక్రమానికి మాజీ సర్పంచ్ మేడూరి రామారావు.దాసాంజనేయ స్వామి ఆలయ చైర్మన్ కొత్తపల్లి వెంకటేశ్వర్లు. ఆర్.ఎం.పి వెంకటప్పయ్య. కమటాల శ్రీనివాసరావు. మిడిదొడ్డి రాంబాబు. వేషం సుబ్బారావు. గొల్లపుడికార్యకర్తలు పాల్గొనడం జరిగింది అలాగే చిన్న స్కూల్లో పిల్లలకు బిస్కెట్లుపంచి పెట్టడం జరిగినది ఈ కార్యక్రమం మొత్తం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నర్సిరెడ్డి సమక్షంలో జరిగిందిపత్తిపాటి సురేష్ కూడా ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

# విజయవంతంగా రక్తదాన శిబిరం

## -ఘనంగా డా. మర్రి రాఘవయ్య జన్మదిన వేడుక



**బోనకల్, సూర్య (మేజర్ న్యూస్):** ఎన్ఎఫ్ఐఆర్, ఎస్ఈఆం ఈఎస్ రైల్వే ఎంప్లాయిస్ కార్మిక సంఘం యూనియన్ ప్రధాన కార్యదర్శి డా. మర్రి రాఘవయ్య 89 వ జన్మదిన సందర్భంగా శనివారం సంఘ్ మధిర బ్రాంచ్ కార్మికులు బోనకల్ రైల్ నిలయంలో డా. మర్రి రాఘవయ్య పుట్టినరోజు వేడుకను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విజయవాడ కు చెందిన రెడ్ క్రాస్ సొసైటీ ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో సుమారు 50 మంది రైల్వే కార్మికులు రక్తదానం చేశారు. తమ ప్రియతమ నాయకులు డా. మర్రి రాఘవయ్య ఆయు:రారోగ్యాలతో నిండు నూరేళ్లు జీవించాలని, నిత్యం సంఘ్ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం అయన చేసిన కృషి శాఘనీయం అన్నారు. ఈ కార్యక్రమంలో బీడీసీఆర్ కార్యదర్శి జేమ్స్ పాల్, మధిర బ్రాంచ్ సెక్రటరీ అనిల్ కుమార్, చైర్మన్ కాశిరెడ్డి, ఆఫీస్ బేరర్స్, సంఘ్ కార్మికులు, తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి గ్రామపంచాయతీ దుర్గంధ పంచాయితీ.. పట్టించుకునే అధికారులు ఎక్కడ?

### -లీకుల గుంటలు..వెలగని వీధి లైట్లు..

### -ఆర్ అండ్ బి రోడ్డు పక్కన డంపింగ్ యార్డ్ ??



**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**

సింగరేణి(కారేపల్లి జూన్ 15)సింగరేణి మండల కేంద్రంలోని ఐదు సంవత్సరాల నుండి వీధిలైట్లు వేయటం కానీ బంద్ చేయడం కానీ వీధుల్లో 24 గంటలు వెలుగుతూనే ఉన్నాయి, సింగరేణి గ్రామపంచాయతీ సెక్రటరీకి గ్రామస్తులు ఎన్నిసార్లు విన్నవించుకున్న పట్టించుకున్న పాపాన పోలేదని,అట్లనే గ్రామంలోని చుట్టుపక్కల ఉన్న రహదారులు మంచినీటి పైపులైను పగిలిపోయి లీకై పోతున్న పట్టించుకున్న పాపాన పోవడం లేదు.స్పెషల్ ఆఫీసర్లకు చెప్పిన గ్రామపంచాయతీ అధికారులకు, పైపులైను లీకులు గుంతలను తీసి దరిదాపున సంవత్సరంనరైన ఆ లీకేజీ గుంటలను బాగుచేసి పూడ్చే ప్రయత్నం చేయలేదు.వాటిని పట్టించుకునేది ఎవరు? సింగరేణి గ్రామపంచాయతీ దుర్గంధాన్ని వెలజలుతున్న పారిశుధ్య పనులు ఎక్కడ వేసిన గొంగళి అక్కడే ఉంది. ప్రత్యేక అధికారులు గ్రామ అధికారులు చూసి చూడనట్టుగా వెళ్తున్నారు.ఈ దుర్గా నాని గ్రామ ప్రజలు సువాసన లాగా పేల్వాల్సి ఒదే!! గ్రామ ప్రజల ఆరోగ్యంతో ఆడుకుంటున్న అధికారులు.. రాబోయే వర్షాకాలంలో ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకొని ఇప్పటికైనా మొద్దు నిద్ర వీడి సమస్యలను పరిష్కరిం చాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు. మిషన్ భగీరథ నీళ్లను మురికి కాలువలను డంపింగ్ యార్డ్ లను స్మశాన వాటికలను శుభ్రంగా ఉంచవలసినటువంటి పరిస్థితి గ్రామ అధికారులదే? అని గ్రామస్తులు తెలియజేస్తున్నారు. మండల అధికారుల నిర్లక్ష్యం వల్ల గ్రామపంచాయతీ కుంటుపడుతుందని, ప్రజాధనం తోని బాగు చేయాల్సినటువంటి పరిస్థితి లేకుండా పోతుంది.అధికారులు నిర్లక్ష్యాన్ని విడనాడి గ్రామాన్ని అభివృద్ధి చేయాల్సిందిగా గ్రామ ప్రజానీకం, మండల ప్రజలు కోరుతున్నారు.

# సప్తపది లయన్ క్లబ్ అధ్యక్షులుగా శ్రీధరాల సుబ్బారావు

### -ఏకగ్రీవంగా నూతన కార్యవర్గం ఎన్నిక



**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....**

లయన్స్ క్లబ్ ఆఫ్ సప్తపది విఎం బంజర్ అధ్యక్షులుగా శ్రీదరాల సుబ్బారావు నియమితులయ్యారు. లైన్స్ క్లబ్ ఆఫ్ సప్తపది కమిటీ ఆధ్వర్యంలో శనివారం జనరల్ బాడీ సమావేశం సప్తపది గార్డెన్స్ నందు నిర్వహించారు. ఈ సందర్భంగా 2024-25 వ లయనిస్టిక్ సంవత్సరానికి నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన అధ్యక్షులుగా లయన్ శ్రీధరాల సుబ్బారావుని ఏకగ్రీవంగా ఆమోదం తెలిపారు. అదేవిధంగా కార్యదర్శిగా లయన్ మిట్టపల్లి శ్రీధర్, కోశాధికారిగా లయన్ కారుమంచి ఆనంద్ లను లయన్ పెద్దలు డిస్ట్రిక్ట్ ఛైర్ పర్సన్ లయన్ మిట్టపల్లి జనార్దన్, లయన్ యస్ కె అబ్దుల్ సలాం, లయన్ క్లబ్ సభ్యుల సమక్షంలో ఏకగ్రీవంగా నియమితులైయ్యారు. నూతనంగా అధ్యక్షులుగా నియమితులైన శ్రీధరాల సుబ్బారావుని లైన్స్ క్లబ్ ఆఫ్ సప్తపది సభ్యులు శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా సుబ్బారావు మాట్లాడుతూ ఈ అధ్యక్ష పదవి తన బాధ్యతను మరింతగా పెంచిందని కమిటీ సభ్యుల సలహాలు సూచనలతో లైన్స్ క్లబ్ ఆఫ్ సప్తపది వియ్యంబంజర సేవలను ముందుకు తీసుకెళ్తానని కార్యవర్గ కమిటీ సభ్యులకు, లయన్స్ పెద్దలకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

# జమలాపురం వృద్దాశ్రమంలో భట్టీ పుట్టినరోజు వేడుకలు



**ఎర్రుపాలెం,సూర్యమేజర్ న్యూస్:-**

తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క పుట్టినరోజు వేడుకలను జమలాపురం వృద్దాఆశ్రమంలో శనివారం వి.ఎస్.కే అధినేత, జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు వేజెండ్ల సాయి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం వృద్ధులకు అవసరమైన కిట్స్ ను,పండ్లను అందజేశారు.ఈ సందర్భంగా వేజెండ్ల సాయి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో రావడానికి నిబద్ధతతో, పట్టుదలతో, పీపుల్స్ మార్చ్ పాదయాత్ర చేసి కాంగ్రెస్ పార్టీ శ్రేణుల్లో తలెత్తుకునే విధంగా అధికారాన్ని తీసుకొచ్చేందుకు అహర్నిశలు కష్టపడి డిప్యూటీ సీఎం స్థాయికి ఎదిగిన మల్లు భట్టి విక్రమార్క మరెన్నో జన్మదినాలు జరుపుకోని ఉన్నత పదవులు చేపట్టాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కంచర్ల వెంకట నరసయ్య,అనుమోలు వెంకటకృష్ణారావు, బోస్,కర్నాటి శ్రీనివాస్ రెడ్డి, రాజీవ్ గాంధీ, బాబురావు వి.ఎస్.కే యూత్ సభ్యులుపాల్గొన్నారు.

# కారేపల్లిలో ఘనంగా పెద్దమ్మతల్లి ఆలయ వార్షికోత్సవం

### -అన్నదానం నిర్వహించిన ఆలయ కమిటి



**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**

-సింగరేణి(కారేపల్లి 15)మండల కేంద్రంలోని పురాతన పెద్దమ్మ తల్లి ఆలయంలో నిర్వహిస్తున్న 8వ వార్షిక బ్రహ్మోత్సవాలు శనివారం రెండో రోజు ఘనంగా నిర్వహించారు. ఉత్సవాలలో భాగంగా అమ్మవారికి పంచామృత అభిషేకాలు, మహిళలచే సాముహిక కుంకుమార్చన లను అలయ అర్చకులు మల్లిఖార్జున శర్మ ఆధ్వర్యంలో నిర్వహించారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా అలయ కమిటీ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం మేళాతాళ్లాలతో ఊరేంగింపు ఘనంగా జరిపారు. ఈకార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు తురక నారాయణ, పెర్ని వెంకటేశ్వర్లు, తురక రవి, బోళ్ల కొమరయ్య,తురక రాంబాబు, పెద్దమ్మ సత్యం, ఓరుగంటి రాజు,పాసిన్ని నాగేశ్వరరావు, కోటి తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో ఐటీడీఏ లేక అవస్థలు పడుతున్న గిరిజనులు



**సింగరేణి సూర్య మేజర్ న్యూస్-**

సింగరేణి (కారేపల్లి జూన్ 15)ఖమ్మం జిల్లా పరిధిలో ఐటీడీఏ లేక జిల్లా గిరిజనులకు సంక్షేమ ఫలాలు అందక అవస్థలు పడుతున్నారని తెలంగాణ గిరిజన సంఘం మండల అధ్యక్షులు అజ్మీర శోభన్‌నాయక్ అవేదన వ్యక్తం చేశారు. శనివారం కారేపల్లిలో జరిగిన గిరిజన సంఘం ముఖ్య కార్యకర్తల సమావేశంలో శోభన్‌నాయక్ మాట్లాడుతూ జిల్లా విభజన సంధర్బంగా అప్పటి టీఆర్ఎస్ ప్రభుత్వం ఖమ్మం జిల్లా ప్రత్యేక ఐటీడీఏ ఏర్పాటుకు హామి ఇచ్చి దానిని విస్మరించి ఫలితం అనుభవిస్తుందన్నారు. గిరిజన నిరుద్యోగులకు ఉద్యోగాలు ఉపాధి అవకాశాలు సన్నగిల్లాయన్నారు. ట్రైకార్ రుణాలు విడుదల చేయక ఎందరో గిరిజన నిరుద్యోగులు ఉపాధికి మార్గంల లేక వలసబాట పడుతున్నారన్నారు. గిరిజనులకు 10 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని, బెస్ట్ అవెలబుల్ స్కూల్‌లలో సీట్ల సంఖ్య పెంచాలని డిమాండ్ చేశారు. ఈనెల 21,22 తేదిలలో వైరాలో జరగనున్న రాష్ట్ర స్ధాయి గిరిజన సంఘం రాజకీయ శిక్షణా తరగతులనుజయప్రదం చేయాలని కోరారు.

# ఘనంగా రాష్ట్ర ఉపముఖ్యమంత్రి వర్యులు భట్టి విక్రమార్క మల్లు జన్మదిన వేడుకలు





**ముదిగొండ సూర్య మేజర్ న్యూస్:-**

సామాన్యులు,బడుగు బలహీన వర్గాల జీవితాలకు ఒక కొత్త దశ దిశ ప్రసాదిస్తున్న జన హృద యనేత రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, విద్యుత్ శాఖ మంత్రి వర్యులు బట్టి విక్రమార్క మల్లు జన్మ దినం సందర్భంగా సు వర్ణ పురం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పసుపులేటి దేవేం దం, నాయకులు ఆధ్వర్యం లో గ్రామంలో పేదవారికి, దుప్పట్లు, అల్పాహారం, పాలు, పంపిణీ చేసి వారి మధ్యనే భట్టి విక్రమార్క పుట్టిన రోజు కేక్ కట్ చేసినారు. ఈ కార్యక్రమంలో పసుపులేటి దేవేంద్రం మాట్లాడుతూ ఎలాంటి అవసరంలోనైనా పిలిస్తే పలికే వ్యక్తిగా, నమ్మిన ఆశయాల కోసం నిరంతరం శ్రమించే నాయకుడిగా, వ్యక్తి నుంచి వ్యవస్థ స్థాయికి ఎదిగిన భట్టి విక్రమార్క వంటి బహుముఖ ప్రజ్ఞాశాలి మరెన్నో పుట్టిన రోజులు జరుపుకోవాలని, ఆనందంగా ఆరోగ్యంగా కలకాలం విలసిల్లాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొమ్మినేని రమేష్ బాబు, ఎక్స్ జెడ్పిటిసి పసుపులేటి దేవేంద్రం, కొమ్మినేని సుధాకర్ , కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు సత్యనారాయణ, మండల సేవాదళ్ కాంగ్రెస్ పార్టీ జెట్టి వినోద్, గోకినేపల్లి మాజీ సర్పంచ్ బాబు నాయక్ , కనపర్తి మోహన్ రావు, కనపర్తి మోహన్ రావు, వినుకొండ కాంతయ్య, ఐదో వార్డ్ మెంబర్ కనపర్తి భాను శ్రీ తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవం విజయవంతం చేయాలి



**మధిర, సూర్యా మేజర్ న్యూస్:**

జూన్ నెల 20 వ తేదిన నిర్వహి ంచనున్న జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవాన్ని అందరూ సమన్వయంతో నిర్వహించాలని మధిర మండల డెవలప్మెంట్ అభివృద్ధి అధికారి బి. వెంకటేశ్వర్లు అధ్యక్షతన మండల టాస్క్ ఫోర్స్ సమావేశం శనివారం ఏర్పాటు చేశారు.ఈ సమావేశానికి వైద్య ఆరోగ్య శాఖ, విద్యాశాఖ అధికారులు హాజరయ్యారు.ఈ సందర్భంగా దెందుకూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి డాక్టర్ పృద్వి మాట్లాడుతూ జూన్ 20వ తారీకున 1 నుంచి 19 సంవత్సరాల లోపు గల వారికి అల్బేండోజల్ 400 ఎంజి మాత్రలను నులిపురుగుల నివారణ కోసం సంబంధిత అధికారులు విద్యార్థులకు అందేటట్లు చర్యలు చేపట్టాలని తెలిపారు.20వ తారీకు తీసుకోని పిల్లలకు మరల 28వ తారీకు ఇవ్వటం జరుగుతుందన్నారు.అంగన్‌వాడి కేంద్రాలు, పాఠశాలలు, కళాశాలలు, విద్యార్థులకు మాత్రలు అందించాలని, వైద్య సిబ్బంది అందుబాటులో ఉందాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి వై.ప్రభాకర్ రావు మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఆదేశం మేరకు అన్ని ప్రభుత్వ,ప్రైవేటు పాఠశాలలో హెడ్మాస్టర్లు పిల్లలకు ఈ టాబ్లెట్ వేయడం జరుగుతుందని తెలియపారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ సూపర్వైజర్స్ సత్యవతి,సుజాత, ఐశ్వర్య, జోత్స్న, మున్సిపల్ అధికారులు, హెల్త్ సూపర్వైజర్స్ భాస్కరరావు, లంకా కొండయ్య తదితరులు పాల్గొన్నారు.

# గ్రేట్ విజన్ క్లబ్ఆధ్వర్యంలో 175సేవా కార్యక్రమాలు

**వైరా.సూర్యమేజర్ న్యూస్:ు-**



వైరా గ్రేట్ విజన్ క్లబ్ ఆధ్వర్యంలో 2023.24. సంవత్సరంలో 175 సేవా కార్యక్రమాలను 14 లక్షలు రూపాయల తో నిర్వహించామని గ్రేట్ విజన్ క్లబ్ అధ్యక్షురాలు ఉంద్రు వరలక్ష్మి తెలిపారు. 5 లక్షలు రూపాయల తో 12 లాప్టాప్ లు లక్ష రూపాయల తో కుట్టు మిషన్ లు అందించామని తెలిపారు. జిల్లా లో లక్షల రూపాయల తో లయన్స్ హాస్పిటల్ నుండి ఐ క్యాంప్స్ నిర్వహించామని 127 మందికి దుప్పట్లు 40 వేల రూపాయల తో వీల్ చైర్ లు ట్రై సైకిల్లు పినపాక గ్రామం లో 18.000 ల తో డాక్టర్ కాపా మురళి కృష్ణ సహ కారం తో త్రాగు నీరు బోర్ నిర్మాణం చేశామని అదేవిధంగా ఉచిత కంటి ఆపరేషన్లు విద్యార్థులకు ఆర్థిక సాయం హరితహారం విద్యార్థులకు ఆర్థిక సాయం నిత్యవసర సరుకులు అందించామని తెలిపారు. 175 సేవ కార్యక్రమాలు ను కార్య వర్గ సభ్యులు సహకారంతో ఫాస్ట్ డిస్ట్రిక్ గవర్నర్ డాక్టర్ కాపా మురళి కృష్ణ లగడపాటి ప్రభాకర్ ఉంద్రు శ్యామ్ బాబు ప్రోత్సహ%శీ%తో సేవా కార్యక్రమాలు నిర్వహించామని తెలిపారు. సహకరించిన ఆమె కృతజ్ఞతలు తెలియజేశారు.

# ఘనంగా ధర్నాసి జన్మదిన వేడుకలు

## -ముఖ్య అతిధులుగా డాక్టర్ లక్కినేని రఘు - నీరజా దంపతులు



**కల్లూరు సూర్య మేజర్ న్యూస్ జూన్ 15 :** పట్టణంలో అంబేత్కర్ నగర్ కి చెందిన ఎలక్ట్రీషియన్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు, ఏ ఐ సీ సీ ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి మండల ప్రింటు - ఎలక్ట్రానిక్ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు దర్నాశి బాలరాజు జన్మదిన వేడుకలను పట్టణంలో అభిమానులు, పాస్టర్స్, మీడియా ప్రతినిధులు నడుమ ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కల్లూరు మేజర్ గ్రామ పంచాయతీ మాజీ అధ్యక్షురాలు, లక్కినేని నీరజా రఘు, మండల రైతు సమన్వయ కమిటీ కన్వీనర్ డాక్టర్ లక్కినేని రఘు హాజరై బారీ కేక్ కట్ చేసి, అనంతరం మిఠాయిలు పంపిణీ చేశారు. అందులో భాగంగా, డాక్టర్ లక్కినేని రఘు నీరజా దంపతులు మాట్లాడుతూ, బాలరాజు జీవితములో ఇటువంటి జన్మదిన వేడుకలను మరెన్నో జరుపుకోవాలని వారు కోరారు. అనంతరం వారు శుభాకాంక్షలు తెలిపారు. శుభాకాంక్షలు తెలిపిన వారిలో ఏ ఐ సీ సీ రాష్ట్ర అధ్యక్షులు, రెవ, పి యోనోష్కుమార్, రాష్ట్ర ఎలక్ట్రీషన్ అధ్యక్షులు జడల ఆంజయ్య, రాష్ట్ర, జిల్లా పాస్టర్స్ సోదరులు , మండల ప్రెస్ క్లబ్ వారు ఉన్నారు.ఈ కార్యక్రమంలో స్నేహితులు, ఎలక్ట్రీషన్ రాష్ట్ర,జిల్లా సోదరులు, రాష్ట్ర, జిల్లా పాస్టార్స్, మీడియా ప్రతినిధులు ప్రత్యేకంగా దర్నాసికి శుభాకాంక్షలు తెలిపారు.

# సింగరేణిలో ఘనంగా భట్టి జన్మదిన వేడుకలు..

**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**



రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క జన్మదిన వేడుకలను కారేపల్లి మండలంలోశనివారం ఘనంగా నిర్వహించారు. కారేపల్లిలో పార్టీ కార్యాలయంలో మండల పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించారు. కేక్ కట్ చేసి మిఠాయిలు పంపిణి చేసి సంబురాన్ని జరుపుకున్నారు. ఈసందర్బంగా పీసీసీ మహిళా ఉపాధ్యక్షురాలు పగడాల మంజుల, మండల అధ్యక్షులు తలారి చంద్రప్రకాశ్, ఎస్సీసెల్ అధ్యక్షులు మేదరి వీరప్రతాఫ్(టోనీ) లు మాట్లాడుతూ భట్టి విక్రమార్క ప్రజా సమస్యల పరిష్కారంలో దిట్ట అని కొనియాడారు. ఈకార్యక్రమాలలో మండలకోఆప్షన్ ఎండీ.హనీఫ్, కాంగ్రెస్ నాయకులు సురేందర్మనియార్, సంద్రాల, సట్టు వీరభద్రం, చాంద్ పాషా,వీరన్నబోడా సేట్రాం, కడియాల సుధాకర్, దూడ అర్జున్రావు, కనకం పవన్, పొడుగు పెంటయ్య, ఈసాల ఛాయాదేవి, మజీద్పాషా, తాజుద్దీన్, ఎండీ.యాకుబ్ అలీ, షంషుద్దీన్, షఫీ, భూక్యా నిర్మల, తదితరుల పాల్గొన్నారు.

# భూ వివాదంలో మారణ ఆయుధాలతో దాడి

## -ప్రాణాపాయ స్థితిలో బాధితుడు గుగులోతు వీరన్న



**తిరుమలాయపాలెం, సూర్య మేజర్ న్యూస్ :-** భూ వివాదంలో మారణ ఆయుధాలతో విచక్షణాం హితంగా దాడి చేయడంతో ప్రాణాపాస్థితిలో యువరైతు ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు ఉన్నత విద్యను అభ్యసించి తనకున్న భూమిలో వ్యవసాయం పండించేందుకు యువ రైతు ఆరాటపడుతున్న సమయంలో పక్క చేను గెట్టు వారి మధ్య వివాదం చెలరేగి మారణ ఆయుధాలతో దాడి చేసిన సంఘటన మండల పరిధిలోని బాలాజీ నగర్ తండా గ్రామపంచాయతీ లో చోటుచేసుకుంది బాధితుడు తెలిపిన వివరాల ప్రకారం వెదుళ్ల చెరువు రెవెన్యూ పరిధిలో గుగులోతు వీరన్నకి తన తండ్రి ద్వారా వచ్చిన వ్యవసాయ భూమిని సాగు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు ఇట్టి క్రమంలో పక్క చేను గెట్టు రైతు వీరన్న గెట్టు ను ధ్వంసం చేయగా వీరన్న స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశాడు. తాసిల్దార్ కార్యాలయంలో మీ సమస్యను పరిష్కరించుకో వాల్సిందిగా స్థానిక ఎస్సై గిరిధర్ రెడ్డి సూచించగా ఎస్ఐ మాటలు పట్టించుకోకుండా అదే గ్రామానికి చెందిన ధరావత్ రామచంద్రు ధరావత్ నాగరాజు ధరావత్ వెంకన్న ధరావత్ పంతులు సరోజ మహేష్ వీరన్న పై నువ్వు మాపై అక్రమ కేసులు పెట్టావని దౌర్జన్యంగా మారన ఆయుధాలతో విచక్షణ రహితంగా దాడి చేయడంతో ప్రాణాపాయ స్థితిలో ఉన్న వీరన్న కుటుంబ సభ్యులు చికిత్స నిమిత్తం ఆటో ద్వారా ఖమ్మం ఆసుపత్రికి తరలించారు బాధితులు పోలీస్ స్టేషన్లో సామరస్యంగా వివాదాన్ని పరిష్కరించుకోవాల్సిందిగా విన్నవించగా దౌర్జన్యంగా దాడి చేసి ఎప్పటికైనా నిన్ను చంపుతామని బెదిరించారని బాధితులు ఆరోపిస్తున్నాడు వీరన్న పై దాడి చేసిన వారిపై కఠినంగా హత్య ప్రయత్నం కింద కేసు నమోదు చేసి బాధ్యుడికి న్యాయం చేయాలని కుటుంబ సభ్యులకు కోరుతున్నారు.

# జులై 7న మాదిగల ఆత్మ గౌరవ కవాతును జయప్రదం చేయండి

## ు- ఎం.ఎస్పీ,ఎమ్మార్పీఎస్ సంఘాల నాయకులు





**ఖమ్మం,సూర్య (మేజర్ న్యూస్):** ఎం.ఎస్పి,ఎమ్మార్పీస్ నగర కమిటీ ఆధ్వర్యంలో అంబేద్కర్ భవన్లో ముఖ్య నాయకుల సమావేశం జరిగింది ఈ సమావేశానికి ఎమ్మార్పీఎస్ ఖమ్మం నగర అధ్యక్షుడు బాకీ శ్రీను మాదిగ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ముఖ్యఅతిథిగా ఎమ్మెస్పి మహాజన సోషలిస్ట్ పార్టీ ఖమ్మం జిల్లా అధ్యక్షులు ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి అనుబంధ సంఘాల ఖమ్మం నియోజకవర్గ ఇన్చార్జ్ తూరు గంటి అంజయ్య మాదిగ మాట్లడారు.జులై 7 నాటికి ఎమ్మార్పీఎస్ ఆవిర్భవించి మూడు దశాబ్దాల సందర్భంగా ఉద్యమ పితామహుడు, పీడిత వర్గాల ఆశాజ్యోతి మందకృష్ణ మాది ఒక బృహత్తరమైన మాదిగల ఆత్మ గౌరవ కవాతును వరంగల్ కేంద్రంగా జులై 7న నిర్వహించడానికి పిలుపునిచ్చారు ఎస్సీ వర్గీకరణ జరుగుతున్న తరుణంలో మాదిగ, ఉపకులాల జాతి అంతా ముఖ్యంగా విద్యార్థి, యువకులు కదం తొక్కి కవాతు చేయాలని అంజయ్య మాదిగ పిలుపునిచ్చారు. ఖమ్మం నగరంలో ఉన్న ప్రతి మాదిగ ఉపకులాల బస్తీలలో ప్రతి బస్తీకి 25 మంది యువకులను తగ్గకుండా వెంటనే నూతన నిర్మాణం చేపట్టి ఆ బస్తీలలో వారి చేత కవాతు చేయించాలని, ఖమ్మం నగరంలో ఉన్న మాదిగ బస్తీలలో నూతన నిర్మాణం పూర్తి చేసుకొని , పటిష్టమైన ఖమ్మం నగర ఎమ్మార్పీఎస్ ఎంఎస్పీ అనుబంధ సంఘాల కమిటీలను వేసుకొని నూతన యువతరంతో జూన్ 27న ఖమ్మం నగర కమిటీ ఆధ్వర్యంలో జడ్పీ సెంటర్ అంబేద్కర్ విగ్రహం వద్ద వందలాదిమంది యువకులతో సన్నాహక కవాతు నిర్వహిస్తున్నామని తెలిపారు, ఈ కవాతులో మాదిగ, ఉపకులాల విద్యార్థులు యువకులు వందలాది మంది పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మహాజన సోషలిస్టు పార్టీ ఖమ్మం నగర అధ్యక్షులు తూరు గంటి రాము మాదిగ, ఎం.ఎస్పిఎమ్మార్పీఎస్, సీనియర్ నాయకులు దుడ్డేలా సైదులు, కనకం జనార్ధన్, సూరేపల్లి నాగేశ్వరరావు, కంచర్ల మోహన్, కుక్కల రాములు, గుర్రం వీరన్న, కర్రీ ఉపేందర్, రాయబారపు ఉపేందర్, చిప్పలపల్లి వీరస్వామి,గుండె నాగుల్ మీరా, పంది వీరన్న, బలంతు యేసు, కిన్నెర నాగరాజు, ములకలపల్లి శ్రీను, సూరేపల్లి వెంకటరత్నం, గుర్రం అశోక్, తదితరులు పాల్గొన్నారు.

# కేజీ సిరిపురం గ్రామంలో ఘనంగా మల్లు భట్టి విక్రమార్క జన్మదిన వేడుకలు



**వైరాసూర్యరూరల్ న్యూస్:ు**

తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బట్టీ విక్రమార్క పుట్టినరోజు సందర్భంగా శనివాకము సాయంత్రం 6.30 గం లకు వైరా మండలంకేజి సిరిపురం గ్రామ పంచాయతీ సెంటర్ నందు భారీ కేక్ కటింగ్ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా నాయుకులు మచ్చా బుజ్జి, మట్టూరి వెంకటేశ్వరావు, మట్టూరి నాగేశ్వరావు గ్రామశాఖ అధ్యక్షులు కూరాకుల ప్రసాద్,కడియాల సతీష్, బొల్లినేని వెంకటేశ్వరావు, తుమ్మల నాగేశ్వరావు,సాగినేని నాగు,నారపోగు నాగరాజు,కొంకా నర్సింహారావు, మచ్చా మధు, కొండపనేని వెంకన్న, జంగా సూర్యప్రకాష్, చప్పిడి చిన్న పెద్దులు, గంగదేవుల నర్సింహా,బండ్ల శ్రీను,పరుచూరి బాబు,కర్నాటి శరబయ్య, సూర్యదేవర ఎర్రబ్బాయి, దుదీపాల్ల ప్రభాకర్, గోళ్ళ వెంకటేశ్వర్లు,పఠాన్ జాన్,షేక్.సైదా,తాటి వెంకటేశ్వర్లు,మోరంపూడి మోహన్ రావు, కొత్తపల్లి చిన్న వెంకటేశ్వర్లు, కిరణ్ నారపోగు చంద్రం, నాంచారయ్య,బండ్ల ప్రసాద్,తిక్కినేని అంజయ్య,తడికమల్ల నాగశేషు, బాబు, కూరాకుల రాంబాబు,చెరుకూరి కృష్ణయ్య,చుక్కపల్లి సాంబయ్య, శ్రీపతి లక్ష్మీనారాయణ,సుల్తాన్ శ్రీను,ఇమ్మడి పుల్లయ్య,షేక్.హుసేన్, నంబూరి నాగేశ్వరావు, మట్టూరి గోపాలకృష్ణయ్య,కార్యకర్తలు అభిమానులు మరియు తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మం జిల్లా నూతన కలెక్టర్‌గా ముజామిన్ ఖాన్




**ఖమ్మం, సూర్య బ్యూరో..** జిల్లా కలెక్టర్ గా వున్న వి.పి.గౌతమ్ బదిలీ కాగా ఖమ్మం జిల్లా కు నూతన కలెక్టర్ గా ముజామిన్ ఖాన్ ఖమ్మం జిల్లా కలెక్టర్ గా శనివారం బాధ్యతలు స్వీకరించారు..

# ఘనంగా ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క పుట్టిన రోజు వేడుకలు

## -రక్తదాన శిబిరాన్ని ప్రారంభించిన డిసిసి అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు





**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):** తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క పుట్టిన రోజు సందర్భంగా ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం లో ఖమ్మం జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జెర్రిపోతుల అంజనీ అధ్వర్యంలో తలసేమియా వ్యాధి గ్రస్తులకు ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని డిసిసి అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్,రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు ప్రారంభించారు.. అనంతరం కేక్ కట్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ,పులిపాటి వెంకయ్య ,ఖమ్మం జిల్లా కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షుడు మొక్కా శేఖర్ గౌడ్,ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ అధ్యక్షుడు పుచ్చకాయల వీరభద్రం,ఖమ్మం జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య, జిల్లా యస్.సి.సెల్ అధ్యక్షులు బోడ్డు బోందయ్య,ఖమ్మం జిల్లా ఐన్ టియుసి అధ్యక్షులు నాగ సీతారాములు, ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ అధ్యక్షుడు ఎస్.కె హుస్సేన్,ఖమ్మం జిల్లా సేవాదళ్ అధ్యక్షుడు గౌస్,పాలకుర్తి నాగేశ్వరరావు ముడుముంతల గంగరాజు,బచ్చలకూరి నాగరాజు,మల్లెల అజయ్,ఐయినాల నర్సింహరావు,మట్టా రవీందర్ రెడ్డి,మద్ది వీరారెడ్డి,అబ్దుల్ ఆహాద్,అనిల్,రవి,పుష్ప, రాజశేఖర్ గౌడ్ యడవెల్లి నాగరాజు, సోమనబోయిన సాయి నవీన్, యశ్వంత్,లంజంపల్లి వీరబాబు, రూరల్ మండల ఓబిసి సెల్ అధ్యక్షులు అంజయ్య,యాసీన్, ఇబ్రహీం, గుడిబోయిన వెంకటేశ్వర్లు,పోట్టపింజర రవి, తదితరులు పాల్గొన్నారు..

# బనిగండ్లపాడులో ఘనంగా డిప్యూటీ సీఎం భట్టి జన్మదిన వేడుకలు



**ఎర్రుపాలెం,సూర్య మేజర్ న్యూస్** మండల పరిధిలోని బనిగండ్లపాడు గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు యన్నం పిచ్చిరెడ్డి, జంగా పుల్లారెడ్డి,శీలం అక్కిరెడ్డి,యన్నం సత్యనారాయణరెడ్డి, ఆధ్వర్యంలో శనివారం డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముందుగా కేక్ కట్ చేసి స్వీట్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వేమిరెడ్డి వెంకట రెడ్డి, లక్ష్మణ్, ఉమామహేశ్వరి, పెద్దమల్ల రాంబాబు, ఎం.వెంకటేశ్వర్లు, దాసరి మోక్షం,ప్రసాద్, వసంత్, ఎద్దమల్ల మోహన్ రావు, వేమిరెడ్డి రామిరెడ్డి,బాణాల శ్రీనివాసరావు,బొగ్గుల వీరారెడ్డి,నాగిరెడ్డి, కృష్ణారెడ్డి, పట్టాభి సీతారామరెడ్డి, తల్లపురెడ్డి వెంకటరెడ్డి, ఎదురు కృష్ణారెడ్డి,లక్ష్మి కుమార్ రెడ్డి, గూడూరు శ్రీనివాస్ రెడ్డి, బాణాల రామకోటయ్య, నంద్రు పురుషోత్తం,విశాకు, నాగరాజు ప్రకాష్ రావు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఘనంగా భట్టి విక్రమార్క జన్మదిన వేడుకలు





**మధిర, సూర్య మేజర్ న్యూస్:** మధిర నియోజకవర్గ శాసనసభ్యులు,తెలంగాణ రాష్ట్ర డిప్యూటీ సీఎం, ఆర్థిక ప్రణాళిక విద్యుత్ శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క జన్మదిన వేడుకలు మండల యువజన కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు అద్దంకి రవికుమార్ ఆధ్వర్యంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సూరంశెట్టి కిషోర్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు దెందుకూరు సొసైటీ అధ్యక్షులు కోట వెంకటకృష్ణ లు కేక్ కట్ చేసి మిఠాయిలు పంచారు అనంతరం వివిధ సేవా సదనాలలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అద్దంకి రవికుమార్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో రావడానికి నిబద్ధతతో పట్టుదలతో పీపుల్స్ మార్చ్ పాదయాత్ర చేసి కాంగ్రెస్ పార్టీ శ్రేణులు తలెత్తుకునే విధంగా అధికారాన్ని తీసుకొచ్చేందుకు అహర్నిశలు కష్టపడి డిప్యూటీ సీఎం స్థాయికి ఎదిగిన మల్లు భట్టి విక్రమార్క మరెన్నో జన్మదినాలు జరుపుకొని ఉన్నత పదవులు చేపట్టాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మిర్యాల వెంకటరమణ గుప్తా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు చావా వేణు యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు తూమాటి నవీన్ రెడ్డి సీనియర్ కాంగ్రెస్ నాయకులు కర్నాటి రామారావు పాటిబండ్ల సత్యం బాబు నిడమానూరు వంశీకృష్ణ ఎస్సీసీ సెల్ మండల అధ్యక్షుడు ధారా బాలరాజు ఎర్రగుంట రమేష్ పారుపల్లి విజయ్ కుమార్ తలుపుల వెంకటేశ్వర్లు బుల్లెద్దు రాజేంద్ర ఆదిమూలం శ్రీనివాస్ వనజ యశోద రూతమ గద్దల నాని గద్దల రాజా షేక్ జానీ యూత్ నాయకులు పోచపల్లి గోపి గొల్లమండల పృథ్వి కత్తి పుల్లారావు పమిడి కృష్ణ మైలవరపు చక్రి మరియు వివిధ హోదాల్లో ఉన్న నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆస్పత్రుల్లో భద్రత ఎక్కడ..?



**తిరుమలాయపాలెం, సూర్య మేజర్ న్యూస్ :-** ఆస్పత్రికి ఎవరు వస్తున్నారో, వెళ్తున్నారో పర్యవేక్షించాల్సిన భద్రతా సిబ్బంది అలసత్వం వహిస్తున్నారు. తిరుమలాయపాలెం ఆసుపత్రుల్లో సీసీ కెమెరాలు సైతం లేదంటే... పరిస్థితి ఎలా ఉందో గమనించవచ్చు. ప్రభుత్వ ఆస్పత్రుల్లో..భద్రత ఏదీ..?ప్రభుత్వ ఆసుపత్రుల్లో నిఘా నిద్రపోతోంది. పర్యవేక్షణ మచ్చుకైనా కనిపించడం లేదు. ప్రభుత్వ ఆసుపత్రు లొ నిత్యం వందల మందితో కిటకిటలాడే ఆసుపత్రుల్లో కొద్దిమంది మాత్రమే వైద్యం కోసం వస్తారు. మిగిలిన వారు ఎందుకు వస్తారో, ఎక్కడికి వెళ్తారో గమనించే వారు లేకపోవడంతో అనేక. తిరుమలయపాలెం ఆసు పత్రుల్లో సరైన భద్రతా సిబ్బంది లేకపోవడంతో , వస్తువుల చోరీ లాంటి ఘటనలు జరుగుతున్నా...రోగులబంధువులు,సహాయకులకుప్రభుత్వా సుపత్రిలో, చరవాణులు, విలువైన వస్తువులు అపహరణకు గురవుతున్నాయి. బాధితులు వైద్యులకు ఫిర్యాదు చేసినా సరైన స్పందన కనిపించడం లేదు. ప్రభుత్వాసుపత్రుల్లో... సరైన పర్యవేక్షణ లేకపోవడంతో. ఎవరు వస్తున్నారో, వెళ్తున్నారో నిఘా పెట్టడంలో భద్రతా సిబ్బంది పూర్తిగా విఫలమవుతోంది. దీనివల్ల , దోపిడీలు, అపహరణ లాంటి ఘటనలు జరుగుతున్నాయి. సీసీ కెమెరాలు అమర్చి భద్రత విషయంలో రాజీ పడకుండా ఇలాంటి అకృత్యాలకు అడ్డుకట్ట వేయాలని ప్రజలు కోరుతున్నారు.

# ఆత్మహత్యకు యత్నించిన బాధితుడిని రక్షించిన ఖమ్మం త్రీ టౌన్ పోలీసులు, రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్



**ఖమ్మం ...సూర్య (మేజర్ న్యూస్):** కరీంనగర్ జిల్లా జమ్మికుంట ప్రాంతా నికి చెందిన సము ద్రాల అనిల్ భార్య కాపురానికి రావడం లేదని మనస్థాపం చెంది ఖమ్మంలో రైల్వే స్టేషన్ సమీపంలో రైలు కింద పడి ఆత్మహత్యకు యత్నించాడు. ఖమ్మం త్రీ టౌన్ ఇన్స్‌పెక్టర్ రమేష్ తెలిపిన వివరాల ప్రకారం.. భార్య భర్తల మధ్య గత కొన్ని రోజులుగా గొడవలు జరుగుతున్నాయని, దింతో భార్య తల్లిగారి ఇంటికి వెళ్లి కాపురానికి రావడం లేదని, అనిల్ తీవ్ర మనస్థాపం చెంది ఆత్మహత్య కు ప్రయత్నించారని తెలిపారు. ఖమ్మంలో ఆత్మహత్య చేసుకునే ముందు వీడియో రికార్డు చేసి జమ్మికుంటలో వున్న తన తండ్రికి పంపించాడని తెలిపారు. తండ్రి వెంటనే స్పందించి స్దానిక జమ్మికుంట పోలీసులకు సంప్రదించారని పెర్కొన్నారు..లోకేషన్ ట్రాక్ చేసిన జమ్మికుంట పోలీసులు ఖమ్మం త్రీ టౌన్ పోలీసులకు సమాచారం ఇచ్చారని, సమాచారం అందుకున్న ఖమ్మం త్రీ టౌన్ పోలీసులు రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్ సహకారంతో హూటాహూటిన ఘటన ప్రాంతానికి వెళ్లి బాధితుడి రక్షించినట్లు తెలిపారు. వెంటనే స్పందించి ఘటన ప్రాంతానికి చేరుకోవడం ద్వారానే బాధితుడిని కాపాడటం సాధ్యమైందని ఇన్స్‌పెక్టర్ అన్నారు.

# జమలాపురం వృద్దాశ్రమంలో భట్టీ పుట్టినరోజు వేడుకలు





**ఎర్రుపాలెం,సూర్యమేజర్ న్యూస్:-** తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క పుట్టినరోజు వేడుకలను జమలాపురం వృద్దాఆశ్రమంలో శనివారం వి.ఎస్.కే అధినేత, జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు వేజెండ్ల సాయి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం వృద్ధులకు అవసరమైన కిట్స్ ను,పండ్లను అందజేశారు. ఈ సందర్భంగా వేజెండ్ల సాయి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో రావడానికి నిబద్ధతతో, పట్టుదలతో, పీపుల్స్ మార్చ్ పాదయాత్ర చేసి కాంగ్రెస్ పార్టీ శ్రేణుల్లో తలెత్తుకునే విధంగా అధికారాన్ని తీసుకొచ్చేందుకు అహర్నిశలు కష్టపడి డిప్యూటీ సీఎం స్థాయికి ఎదిగిన మల్లు భట్టి విక్రమార్క మరెన్నో జన్మదినాలు జరుపుకోని ఉన్నత పదవులు చేపట్టాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కంచర్ల వెంకట నరసయ్య,అనుమోలు వెంకటకృష్ణారావు, బోస్,కర్నాటి శ్రీనివాస్ రెడ్డి, రాజీవ్ గాంధీ, బాబురావు వి.ఎస్.కే యూత్ సభ్యులుపాల్గొన్నారు.

# ఘనంగా డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క జన్మదిన వేడుకలు





**– భారీ సంఖ్యలో పాల్గొన్న సేవాదళ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు**

చంద్రుగొండ, సూర్య (మేజర్ న్యూస్)– తెలంగాణ రాష్ట్ర డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. శనివారం చంద్రుగొండ మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సేవాదళ్, మండల్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బట్టి విక్రమార్క జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా పార్టీ శ్రేణులు అందరు కలిసి భారీ కేకును కట్ చేసి ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మద్దుకూరు గ్రామ శివారు భూదేవి శ్రీదేవి సమేత వెంకటేశ్వర స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు అంకిరెడ్డి కృష్ణారెడ్డి, మండల అధ్యక్షుడు దారం గోవిందరెడ్డి, మాలోత్ బోజ్యా నాయక్, సేవాదళ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొదుమూరి దయాకర్, మండల సీనియర్ నాయకులు తుమ్మలపల్లి సురేష్, ఉప్పతల ఏడుకొండలు, సేవాదళ్ జిల్లా అధ్యక్షుడు కేశబోయిన నరసింహారావు, సేవాదళ్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి ఫజల్ బక్షి, గాదె శివప్రసాద్, అంతటి రామకృష్ణ, చాపలమడుగు లక్ష్మణ్, చాపలమడుగు రాములు, బుంగ శీను, వసీం, ఇమ్రాన్, రాందాసు, రామారావు, రాంబాబు, చంటి, మెకానిక్ చారి, శంకర్, మనోహర్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క పుట్టిన రోజు వేడుకలు



అశ్వాపురం,సూర్య(మేజర్ న్యూస్)– మండలపరిధిలోని మొండికుంట ఎంపిటిసి కమటం నరేష్ ఆద్వర్యం లో తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక ప్రణాళిక, విద్యుత్ శాఖ మంత్రి వర్యులు మల్లు భట్టి విక్రమార్క పుట్టిన రోజు వేడుకలను గ్రామ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ అధ్యక్షుడు కొండబత్తుల ఉపేందర్ కేక్ కట్ చేసి నాయకులు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమం లో పార్టీ నాయకులు , కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## రహదారి నిరసన తాత్కాలికంగా విరమణ..



అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్) – మండల పరిధిలోని ఎర్రగుంట గ్రామంలో ఓరుగంటి హుస్సేన్ ఇంటి ముందు రోడ్డు కావాలని మండల కేంద్రంలో గత మూడు రోజుల నుండి నిరసన వ్యక్తం చేస్తూ శనివారం మండల కేంద్రంలో రొడ్డుపైకి ఎక్కి ఇంటికి దారి కావాలని నిరసన తెలియజేస్తుండగా సంఘటన స్థలానికి పోలీస్ సిబ్బంది చేరుకొని మండల అధికారులతో చర్చించామని మంగళవారం నాడు సమస్య పరిష్కారం చేస్తామని హామీ ఇవ్వడంతో నిరసన కార్యక్రమాన్ని తాత్కాలికంగా వాయిదా వేసుకున్నట్లు రజక సంఘం జిల్లా అధ్యక్షులు రాంబాబు కార్యదర్శి ముసలయ్య తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి జంగిలి వెంకటరత్నం, రజక సంఘం నాయకులు వెంకటేశ్వర్లు, భిక్షం, సత్యం, బుజ్జిబాబు, రామతులసి,రాజు,నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

## డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క జన్మదిన వేడుకలు

**– నిర్వహించిన మండల కాంగ్రెస్ పార్టీ శ్రేణులు**

పినపాక, సూర్య (మేజర్న్యూస్) – ఉపముఖ్యమంత్రి మల్లు బట్టి విక్రమార్క పుట్టినరోజు వేడుకలను శనివారం పినపాక మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షులు గొడిశాల రామనాథం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ శ్రేణులు కేక్ కట్ చేసి స్వీట్లు పంచుతూ సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా రామనాథం మాట్లాడుతూ తెలంగాణలో కాంగ్రెస్ పని అయిపోయిందని, సమాధిలోకి జారిపోయిందని కొంతమంది విమర్శిస్తున్న నేపథ్యంలో, అమ్మ సోనియమ్మకు పుట్టినరోజు సందర్భంగా తెలంగాణలో అధికారాన్ని సాధించి పెడతానని శబదం చేసి పీపుల్స్ మార్చ్ పేరుతో రాష్ట్రమంతా పాదయాత్ర చేసారని కొనియాడారు. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకొచ్చిన పట్టు వదలని విక్రమార్కుడు, తెలంగాణ శాసనసభలో ఆనాటి కేసీఆర్ ప్రభుత్వానికి ముచ్చెమటలు పట్టించి, కాంగ్రెస్ పార్టీకి అఖండ విజయాన్ని సాధించి పెట్టి, తెలంగాణ ముఖ్యమంత్రి పదవిని సైతం వదులుకున్నరన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పినపాక నియోజకవర్గం యువజన కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు కోర్స ఆనంద్, ముస్లిం నియోజకవర్గ కన్వీనర్ మొహమ్మద్ బషీర్, సినియర్ నాయకులు బోడ రమేష్, గోగ్గల నాగేశ్వరావు, తోలేం కృష్ణార్జున, కస్తూరి లింగయ్య, మాటూరి ప్రవీణ్, నవ్వాతి శ్రీనివాస్, కొడెం రామ్మోహన్ రావు, మిషన్ శంకర్ తదితరులు పాల్గొన్నారు.



## యువజన కాంగ్రెస్, ఎన్ఎస్ యూఐ ఆధ్వర్యంలో ఘనంగా భట్టి జన్మదిన వేడుకలు



కొత్తగూడెం టౌన్,సూర్య(మేజర్ న్యూస్)– పట్టణ పరిధిలోని డీసీసీ కార్యాలయంలో డిప్యూటీ సీఎం మల్లు భట్టివిక్రమార్క జన్మదిన వేడుకలను యువజన కాంగ్రెస్, ఎన్ ఎస్ యూ ఐ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. దీనిలో భాగంగా ముందుగా డీసీసీ కార్యాలయంలో కేక్ కట్ చేసి నాయకులకు కార్యకర్తలకు తినిపించారు. అనంతరం కొత్తగూడెం మున్సిపాలిటీలోని ముక్తాబాయ్ మెమోరియల్ ట్రస్ట్ జ్యోతి అనాథ వృధా ఆశ్రమంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు ప్రతిపక్ష నేతగా అసెంబ్లీలో పేదల సమస్యల ప్రజాగొంతుకగా ప్రభుత్వంపై పోరాడిన మల్లు భట్టి విక్రమార్క సీఎల్పీ నేతగా పార్టీని కేంద్రంలో, రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి తెచ్చేందుకు వైఎస్ రాజశేఖర్ రెడ్డి బాటలో నడిచి తనదైన పాత్ర పోషించారన్నారు. పీపుల్స్ మార్చ్ పేరుతో సుదీర్ఘ పాదయాత్ర చేసి ప్రజల కష్టాలు తెలుసుకుంటూ తామున్నామన్న అభయహస్తం ఇచ్చారన్నారు. ఆయన పాదయాత్రతో అటు ప్రజల్లో కాంగ్రెస్ పార్టీపై నమ్మకాన్ని పెచటంతో పాటు ఇటు పార్టీ శ్రేణుల్లో కూడా ఉత్సాహాన్ని నింపారని వారన్నారు. కాంగ్రెస్ పార్టీని జనాల్లోకి భట్టి తీసుకెళ్ళి నేడు కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టటంలో భట్టి విక్రమార్క పాదయాత్ర కీలకమన్నారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం నియోజకవర్గ మైనార్టీ అధ్యక్షుడు మొహమ్మద్ గౌస్, కొత్తగూడెం నియోజకవర్గం యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు గడ్డం రాజశేఖర్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎన్ఎస్ యూ ఐ అధ్యక్షుడు అజ్మీర్ సురేష్ నాయక్, 29వ వార్డ్ కౌన్సిలర్ తంగేళ్ల లక్ష్మణ్, కొత్తగూడెం టౌన్ ఓబీసీ అధ్యక్షుడు అమడగాని జయప్రకాష్, కొత్తగూడెం టౌన్ మైనార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, యువజన కాంగ్రెస్ సెక్రెటరీ దావూద్, ప్రశాంతినగర్ పంచాయతీ ఉపసర్పంచ్ ఆముదాల వెంకటకృష్ణ, పుంచిపల్లి మండల నాయకులు ఆఖరి కొమురయ్య, వినయ్, ఎడ్ల ఏలియా, సీనియర్ కాంగ్రెస్ నాయకులు హుస్సేన్, ఏలూరి రాందాస్, ఎలకపల్లి లక్ష్మయ్య, హరి సింగ్, మల్లేష్, గోవర్ధన్, జనార్ధన్, రామగిరి లక్ష్మణాచారి, షేక్ నిసార్, రామారావు, రవికుమార్, యువజన నాయకులు నరాల రాజేష్, దేవరపల్లి వంశీ, దీపక్, సందీప్, మహేష్, విజయ్, షానవాజ్ తదితరులు పాల్గొన్నారు.




## ఘనంగా డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క జన్మదిన వేడుకలు



సుజాతనగర్,సూర్య (మేజర్ న్యూస్)– తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క జన్మదినం సంధర్బంగా సుజాతనగర్ మండల కేంద్రంలోకాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి ఘనంగా వేడుకలు జరుపుకున్నారు. ఈ జన్మదిన వేడుక సందర్బంగా టీపీసీసీ సభ్యులు నాగాసీతారాములు మాట్లాడుతూ గతంలో సీఎల్పీ నేతగా అధికార టీఆర్ఎస్ పార్టీ ప్రజా వ్యతిరేక విధానాలను అసెంబ్లీలో మరియి పాదయాత్రల ద్వారా తెలంగాణ రాష్ట్రంలో గ్రామ గ్రామాన ఎండగట్టి , పేదలకు, బడుగు బలహీన వర్గాల ప్రజలకు, కాంగ్రెస్ కార్యకర్తలకు అండగా నిలిచి కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి, గెలుపుకు అహర్నిశలు కృషి చేసి తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడటానికి కీలక పాత్ర పోషించిన డిప్యూటీ సీఎం మల్లు భట్టివిక్రమార్క జన్మదినం సందర్భంగా అభినందనలు తెలిపారు. ఈ జన్మదిన వేడుక కార్యక్రమంలో సుజాతనగర్ మండల అధ్యక్షులు చింతలపూడి.రాజశేఖర్, ఎంపీటీసీ కసనబోయిన.భద్రం, సొసైటీ చైర్మన్ మండే.హనుమంత రావు, జిల్లా కాంగ్రెస్ నాయకులు లింగం.పిచ్చి రెడ్డి,బాగం.మోహన్ రావు,కిసాన్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు నాగార్జున, సొసైటీ డైరెక్టర్ చందర్, సోషల్ మీడియా రాష్ట్ర కార్యదర్శి వీరాపురం.రామ లక్ష్మణ్, సేవాదళ్ మండల అధ్యక్షులు పూరేటి.నరేష్, యూత్ కాంగ్రెస్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఎస్కే.అబీద్, కాంగ్రెస్ నాయకులు బత్తుల రమేష్, చిమట నాగేశ్వరావు, బోడ రవి, పార్థసారథి, కోటి, తేజావత్ శ్రీను, రాజేష్, ప్రహ్లాద్, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఏరియా వర్క్ షాప్‌లో కార్మికుల సమస్యలను పరిష్కరించండి



## – ఐఎన్‌టియూసి ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్

కొత్తగూడెం సింగరేణి, సూర్య(మేజర్ న్యూస్) – కొత్తగూడెం ఏరియా వర్క్ షాప్‌లో ఐఎన్‌టియూసి ఫిట్ కమిటీ సమావేశం ఐఎన్టియుసి ఫిట్ కార్యదర్శి ఎండి సత్తార్ పాష ఆధ్వర్యంలో శనివారం నిర్వహించారు. ఈ సమావేశంలో ముఖ్యఅతిథిగా కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్ పాల్గొని, ఏరియా వర్క్ షాప్‌లో ఉన్న సమస్యలను ఫిట్ కమిటీ ద్వారా వారికి తెలియజేసారు. సమస్యలను పరిష్కరించే విధంగా చూస్తానని అదే విధంగా యాజమాన్యం, యూనియన్ అధినాయకత్వంతో మాట్లాడి ఈ సమస్యలను పరిష్కరించే విధంగా చూస్తానని వారి సందర్భంగా తెలియజేశారు, ఈ కార్యక్రమంలో ఐఎన్టియుసి ఫిట్ కార్యదర్శి ఎండి సత్తార్ పాష, బ్రాంచ్ కార్యదర్శి మేంగని అశోక్, ఆర్గనైజింగ్ సెక్రటరీ సంఘువిర ఐమంత్స్, ఎగ్జిక్యూటివ్ నెంబర్ వెంకటస్వామి, అసిస్టెంట్ ఫిట్ కార్యదర్శిలు చందులాల్,జి.కిరణ్ కుమార్, బి. గోపాల్, సేఫ్టీ కమిటీ మెంబర్స్ తిరుపతి, బాబుద్దీన్, దుర్గ ప్రసాద్,ఆర్గనైజింగ్ సెక్రటరీ టిఆర్ఎస్ రాజు, కొప్పుల కుమార్, జాయింట్ సెక్రెటరీ ఎస్ ప్రభాకర్, టి రమేష్, అడ్వైజర్స్ సముద్రాల శ్రీనివాస్, ఈశ్వరరావు, జివిఎల్ శ్రీనివాస్,నాగ మోహన్, యాకువుద్దీన్, సత్య నారాయణ,ఎస్ మహేశ్వరరావు, ట్రెజరర్ నరసింహారావు, ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ ఏం ప్రకాష్, డి సుందర్ రాజ్, పరశురాం పి ఆర్ సి రెడ్డి, శ్రీకాంత్ శర్మ, శ్రీమన్నారాయణ, సలిగంటి శ్రీనివాస్, ఎల్ రాందాని, జడల చంద్రశేఖర్ ఎన్ రాజేందర్, పరశురాం, కనకయ్య, శ్రీహరి, అలీ బేగ్, వీర రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# ఈద్ నమాజ్‌కు ముస్లిమ్ ప్రజలు సకాలంలో హాజరు కావాలి

**–నయీమ్ ఖురేషి**



కొత్తగూడెం టౌన్, సూర్య(మేజర్‌న్యూస్) – బక్రీద్, ఈద్ ఉల్ ఆదా నమాజ్ 17 జూన్ సోమవారం ఉదయం 8.15 ఎనిమిది గంటల పదిహేను నిముషాలకు జరుగునని రాష్ట్ర మైనారిటీ నాయకులు, ఉర్దూ ఘర్ ప్రెసిడెంట్ నయీమ్ ఖురేషి ఒక ప్రకటనలో తెలిపారు. అదే విధముగా మస్జీద్ ఏ బైతుల్లాహ్ ఓల్డ్ డిపో మసీదులో సోమవారం ఉదయం 8.00 గంటలకు రైల్వే మసీదులో ఉదయం 8.30, కొత్తగూడెం జామియా మసీదులో ఉదయం 9.00 గంటలకు బక్రీద్ నమాజ్ జరుగునని నయీమ్ ఖురేషి తెలిపారు. కొత్తగూడెం పట్టణంలో నాలాగూ చోట్ల జరిగే ఈద్ నమాజ్ కు కొత్తగూడెం ముస్లిమ్ ప్రజలు సకాలం లో చేరుకొని సహాకరించాలని నయీమ్ ఖురేషి కోరారు.

# మాలలపై దాడి చేసిన వారి పై ఎస్ సి,ఎస్ టి అట్రాసిటి కేసు పెట్టాలి

–మాదిగ జేఏసి రాష్ట్ర జనరల్ సెక్రటరీ మోదుగు.జోగారావు,

కొత్తగూడెం టౌన్,సూర్య(మేజర్ న్యూస్ )– మాలలపైన జరిగిన దాడిని ఖండిస్తూ,దాడి చేసిన వారి పై యస్.సి., యస్.టి.అట్రాసిటి కేసు పెట్టాలని మాదిగ జేఏసి రాష్ట్ర ప్రధానకార్యదర్శి మోదుగు జోగారావు ప్రభుత్వాన్ని కోరారు. జిల్లా కేంద్రంలో జరిగిన ముఖ్య నాయకుల సమావేశంలో జోగారావు మాట్లాడారు. వనపర్తి జిల్లా,చిన్నంబావి మండలం,పెద్దతగడ గ్రామానికి చెందిన మాలకులానికి చెందిన వ్యక్తి పై అపనిందలు వేసి, వికక్షణ రహితంగా రక్తాలు వచ్చే విధంగా గాయపరిచి, హత్యాయత్నం చేసిన,అగ్రవర్ణ కుల అహంకారి,అదే గ్రామానికి చెందిన గౌనికాడి సుధాకర్ పై ఎస్ సి,ఎస్టీ కేసు నమోదు చేసి,దళితులకు న్యాయం చేయాలని డిమాండ్ చేసారు. ఆ దళిత కుటుంభానికి రక్షణ కల్పించాలని ప్రభుత్వాన్నికోరారు. ఈసమావేశంలో మెంతిని కొండలరావు, కొంగల వినోద్,తదితరులు పాల్గొన్నారు.



# వనభోజనాల సందడి

కరకగూడెం, సూర్య (మేజర్ న్యూస్) –తెలుగు వారి వనభో జనం సందడి చేసింది. మనం మరిచిపోతున్న సంప్ర దాయాన్ని గుర్తు చేస్తూ కొత్త అనుభూతులు రుచి చూ పింది. ప్రకృతి వడిలో ఆటలాడుతూ, సేద తీరుతూ శనివారం ఆసాంతం ఆస్వాదించేలా చేసింది. ఏటా వేలాది మందితో వనభోజనాలు బతుకమ్మ పండు గను విశేషంగా నిర్వహిస్తూ ప్రపంచ వ్యాప్తంగా గల తెలుగు ప్రజల దృష్టిని ఆకర్షించిన వనభోజనాలు ఈ కార్యక్రమానికి ఆతిధ్యమిచ్చింది. కరకగూడెం మండ ల పరిధిలోని తాటిగూడెం, పద్మపూరం, అనంతారం, బర్లగూడెం, బట్టుపల్లి, చిరుమళ్లు, రేగుళ్ల, కొత్తగూడెం, గొల్లగూడెం గ్రామ ప్రజలు అడవి ఈప్రాంతానికి వెళ్లి గురువారం వన భోజనాల సందడితో ప్రతి గ్రామం నుండి ప్రతి ఇంటి నుండి అందరూ నాటు మేకలతో భోజనాలు సందడి చేసుకుని తిరిగి ఇళ్ళకి వస్తారు. వనభోజనాల వేడుక ఆరంభంలో స్థానిక కళాకారుల బృందం ప్రదర్శించిన నాటు డాన్స్ ఉర్రూతలూగిం చింది. అనంతరం తెలుగు వారందరూ నాటు డాన్స్ ఎంజాయ్ చేశారు. ఉత్సాహంగా పిల్లలు పతం గులను ఎగురవేశారు. ఆటలను ఎంజాయ్ చేశారు. భోజనాలు, ఆటపాటలతో పాటు కబడ్డీ క్రీడాను ఈ కార్యక్రమానికి భద్రాది కొత్త గూడెం జిల్లా అధ్యక్షులు జిమ్మిడి ప్రకాష్, మాజీ ఎంపిటిసి దుర్గం సంజీవ, మండల అధ్యక్షులు జాడి రవికుమార్, నియోజకవర్గ అధ్యక్షులు దుర్గం శరత్, సురేందర్ , మహిళా యూత్ ప్రెసిడెంట్ జాడి సరిత,దుర్గం స్వాతి గ్రామ యూత్ లీడర్స్ ప్రవీణ్ సందీప్ జస్వంత్ దినేష్ ప్రశాంత్ వంశి సంగీత్ గ్రామ కమిటీలు దుర్గం రాణి, రామంటేకి మనీషా, జాడి దీపిక, జిమ్మిడి సరిత, జ్యోతి రామటేంకి విమల, దుర్గం మౌనిక, లావణ్య, దుర్గం సుష్మ, జిమ్మిడి రాధ, రామటెంకి సంధ్యారాణి, వీరలక్ష్మి, జాడి కళ్యాణి, గాంధర పూజా, జాడి మంగవేణి, జనంగం అలివేలు, జాడి నిరోషా, దుర్గం జాడి దీపిక, దురంగ, మండల గ్రామ స్తులు, తదితరులు నిర్వహించారు. వన భోజనాల అనంతరం వ్యవసాయ పనులను ప్రారంభించారు.



# ఘనంగా ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క జన్మదిన వేడుకలు





కొత్తగూడెం టౌన్,సూర్య(మేజర్‌న్యూస్) – తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క జన్మదిన వేడుకలను జిల్లా కాంగ్రెస్ నాయకులు కొత్తగూడెం చిల్డ్రన్స్ పార్కు వద్ద శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో సీనియర్ జిల్లా కాంగ్రెస్ నాయకులు మోతుకూరి ధర్మారావు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ మల్లు భట్టి విక్రమార్క కాంగ్రెస్ పార్టీకి నిబద్ధత కలిగిన నాయకుడుగా, కాంగ్రెస్ పార్టీ తిరిగి అధికారంలోకి రావడానికి సుమారు 1400 కిలోమీటర్ల పాదయాత్ర చేసాడని కొనియాడారు. ఆయన అభిమానులుగా ఉండటం గర్వంగా ఉందని తెలిపారు. అనంతరం పెద్దఎత్తున అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎంఏ రాజాక్, కాసుల వెంకట్, ఏనుగుల అర్జునరావు, మాదా శ్రీ రాములు, మేరెడ్డి జనార్ధన్ రెడ్డి, కాంగ్రెస్ అభిమానులు,యూత్ కాంగ్రెస్, మహిళాకాంగ్రెస్, ఐఎన్‌టియూసి నాయకులు పాల్గొన్నారు.

# ఎన్‌ఎంఎంఎస్ కు విద్యార్థుల ఎంపిక

టేకులపల్లి సూర్య (మేజర్ న్యూస్)– మండల పరిధిలోని టేకులపల్లి జిహెచ్ఎస్ లో వ తరగతి చదువుతున్న ఎం తేజస్వి , ఎస్ మహేందర్ , వి గీతాంజలి, ఎస్ గురు చరణ్ అత్యంత ప్రతిష్ఠాత్మకమైన నేషనల్ మీన్స్ కమ్ మెరిట్ స్కాలర్‌షిప్స్ (ఎన్ఎంఎంఎస)కు ఎంపికైనట్లు ఆ పాఠశాల హెచ్ఎం మెరుగు శ్రీనివాస్ తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉపాధ్యాయులు అభినందించారు. అనంత రం మండల విద్యాశాఖ అధికారి ఠాకూర్ రామ్ సింగ్ మాట్లాడారు. ఈ స్కాలర్‌షిప్ కు పాఠశాల నుండి 8 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా అందులో నలుగురు ఎంపిక కావడం ఒకే పాఠశాలకు చెందిన వారు కావడం సంతోషకరంగా ఉందన్నారు. ఈ పథకం కింద ఎంపికైన విద్యార్థులకు నాలుగేళ్ల పాటు ప్రతి సంవత్స రం ప్రభుత్వం నుంచి రూ12వేలు అందనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యాపక బృందం ఎం. రంగారావు, ఏం మోహన్ రావు, పి. స్వరూప ,కె రాణి, వి. భారతి , జి.చంద్ర సింగ్ ,ఎండి.మసూద్ అలి, ఎం రవీందర్, బి.సురేష్, పి శేఖర్, జి. సీతమ్మ, ఎం బాబురావు, కె వి.సత్యనారాయణ, సీ హెచ్ లెనిన్ బాబు , సి హెచ్. పద్మావతి తదితరులు పాల్గొన్నారు.



# అత్యంత పకడ్బందీగా, పారదర్శకంగా మెడికల్ బోర్డు

**-అనారోగ్య సమస్యలు ఉంటేనే అన్ ఫిట్**
**-ఎలాగైనా అన్ ఫిట్ చేయిస్తామని ప్రలోభ పెట్టే వారిని నమ్మొద్దు**
**-మోసగాళ్ల వివరాలను 9491144104 నెంబరుకు ఫోన్ చేసి లేదా వాట్సప్ లో పంపించండి**
**-సింగరేణి కార్మికులను మోసగించే వారిని కటకటాల్లోకి పంపుతాం**
-ఛైర్మన్ , ఎండీ ఎన్.బలరామ్ హెచ్చరిక



కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్ న్యూస్)– అనారోగ్య కారణాల వల్ల ఉద్యోగం చేయలేకపోతున్న కార్మికుల కోసం ప్రతినెల నిర్వహించే మెడికల్ బోర్డును అత్యంత పకడ్బందీగా, పారదర్శకంగా నిర్వహిస్తున్నామని, తీవ్ర అనారోగ్య సమస్యలు ఉన్న ప్రతి కార్మికుడిని తప్పనిసరిగా అన్ ఫిట్ చేయడం జరుగుతుందని, ఈ విషయంలో ఏ ఇతరుల ప్రమేయం ఉండదని సంస్థ ఛైర్మన్,ఎండీ ఎన్.బలరామ్ స్పష్టం చేశారు. ఈ మేరకు శనివారం హైదరాబాద్ కార్యాలయం నుంచి ఒక ప్రకటన విడుదల చేశారు.కొందరు మోసకారులు కార్మికుల వద్దకు వెళ్లి మెడికల్ బోర్డులో ఎలాగైనా అన్ ఫిట్ చేయిస్తామని, వారసులకు ఉద్యోగాలు పెట్టిస్తామని ప్రలోభపెడుతున్నట్లు తెలుస్తోందనీ, ఇటువంటి మోసకారులను ఎవరూ నమ్మవద్దని హెచ్చరించారు. సింగరేణి మెడికల్ బోర్డును పారదర్శకంగా నిర్వహించే విషయంలో రాష్ట్ర ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందని.. అక్రమార్కులు ఎవరైనా సరే ఉక్కు పాదం మోపాల్సిందిగా ఆదేశాలు జారీ అయ్యాయని తెలిపారు. అలాగే సింగరేణి యాజమాన్యం విజ్ఞప్తి మేరకు రాష్ట్ర అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ), నేర దర్యాప్తు సంస్థ(సీఐడీ)లు కూడా సింగరేణి మెడికల్ బోర్డు పై ముమ్మరంగా దర్యాప్తు జరుపుతున్నట్లు పేర్కొన్నారు.మెడికల్ బోర్డు ప్రక్రియలో అవినీతికి ఎక్కడా ఆస్కారమే ఉండదని.. మాయ మాటలతో మోసగిస్తున్న వారు ఎదురైతే వారి వివరాలను సింగరేణి విజిలెన్స్ అధికారులకు 9491144104 నెంబరుకు ఫోన్ చేసి లేదా వాట్సప్ ద్వారానైనా తెలియజేయొచ్చన్నారు. ఫిర్యాదు చేసిన వారి పేర్లు పూర్తిగా గోప్యంగా ఉంటాయన్నారు. నిజంగా అనారోగ్య సమస్యలు ఉన్న కార్మికులను మెడికల్ బోర్డు తప్పని సరిగా అన్ ఫిట్ చేస్తుందని తెలిపారు.మెడికల్ బోర్డు నిర్వహణతో పాటు సింగరేణి సంస్థ అత్యంత పారదర్శకంగా కొత్త ఉద్యోగాల కోసం నియామక ప్రక్రియ ప్రారంభించిందనీ, ఈ విషయంలో కూడా ఎవరైనా మోసకారులు ఉద్యోగాలు ఇప్పిస్తామంటూ మభ్యపెడుతున్నట్లయితే వారిపై సింగరేణి విజిలెన్స్ శాఖకు ఫిర్యాదు చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. అత్యంత పారదర్శకంగా సింగరేణిలో ఉద్యోగ నియామక ప్రక్రియ ఉంటుందని, ఎటువంటి రికమండేషన్ లకు, ప్రలోభాలకు అవకాశం ఉండదని ఆయన స్పష్టం చేశారు. సింగరేణి కార్మికులను వంచించే వారిపై కఠిన వైఖరి అవలంబించడం జరుగుతుందని.. ఏసీబీ, సీఐడీ విచారణ ద్వారా జైలుకు పంపడం జరుగుతుందన్నారు. గతంలో ఈ విధంగా చేసిన కొందరిపై విచారణ జరుగుతున్న విషయాన్ని ఆయన గుర్తుచేశారు.

## పండగ పూట పస్తులేనా?

**– కాంట్రాక్టు బోధన సిబ్బంది జీతాలు విడుదలగాక ఇక్కట్లు**
**– భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మైనార్టీ అధ్యక్షుడు ఎండి యాకూబ్ పాషా**



కొత్తగూడెం,సూర్య (మేజర్ న్యూస్ )–ప్రభుత్వ మెడికల్ కళాశాలల్లో కాంట్రాక్ట్ ప్రాదిపదికన పనిచేస్తున్న బోధన సిబ్బంది బక్రీద్ పండుగపూట కూడా పస్తువులుండే పరిస్థితి నెలకొందని, తక్షణమే వారి బకాయి వేతనాలను విడుదల చేయాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మైనారీటి అధ్యక్షుడు ఎండి యాకూబ్ పాషా శనివారం ఒక ప్రకటనలో కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వంలో కూడా జీతాల కోసం కళ్ళు కాయలు కాసేలా ఎదురు చూసిన బోధన సిబ్బంది ప్రభుత్వం మారితే వారి బ్రతుకులు మారుతాయనుకున్నారు, కానీ సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వంలో కూడా జీతాలందక ఇబ్బందులు పడుతున్నారని వాపోయారు. గత రెండు నెలలుగా ప్రభుత్వ మెడికల్ కళాశాలలో కాంట్రాక్టు ప్రాదిపదికన పని చేస్తున్న బోధన సిబ్బందికి జీతాలు అందకపోవటంతో పండుగ పూట పస్తులుండాల్సిన పరిస్థితి ఏర్పడడం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే రెండు నెలల బకాయిలను విడుదల చేసి వారి కుటుంబాల్లో వెలుగులు నింపాలని ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా ఇట్టి విషయాన్ని ముఖ్యమంత్రి, డీయంఇ దృష్టికి తీసుకెళ్ళినట్లు తెలిపారు.

# జాబ్ మేళా కు విశేష స్పందన- వేల్పుల విజేత

**-నిరుద్యోగుల ముఖాల్లో చిరునవ్వులు..**
**-సెలెక్ట్ అయిన వారికి వెంటనే నియామక పత్రాలు**






కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్ న్యూస్)– తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించే ఉపాధి శిక్షణ శాఖ జిల్లా ఎంప్లాయిమెంట్ అధికారి వేల్పుల విజేత ఆధ్వర్యంలో జాబ్ మేళ ఏర్పాటు చేసి అనేకమంది చదువుకొని నిరుద్యోగులు గా ఉన్న యువతీ యువత జాబ్ మేళలో పాల్గొని వారికి సంబంధించిన అర్హతలు మీద ఉద్యోగాన్న పొందారు. జిల్లా ఉపాధి కల్పనాధికారిణి ,భద్రాద్రి కొత్తగూడెం వారి ఆధ్వర్యంలో జరిగిన జాబ్ మేళా కు విశేష స్పందన లభించింది అపోలో ఫార్మసీ, సాయి అంజనా మోటార్స్ కంపెనీ లు పాల్గొన్నాయి.మొత్తం (220) మంది అభ్యర్థులు పాల్గొనగా వారిలో (102) మంది అభ్యర్థులు సెలెక్ట్ అయ్యారు.వారిలో (92) మంది అపోలో ఫార్మసీ కి (10) మంది సాయి అంజనా మోటార్స్ కి సెలెక్ట్ అయ్యారు. సెలెక్ట్ అయిన వారికి వెంటనే నియామక పత్రాలు అందించారు.అభ్యర్థులు హాజరు కావడం , ఎక్కువ మంది ఉద్యోగాలు పొందడం సంతోషం గా ఉందిని విజేత వేల్పుల,జిల్లా ఉపాధి కల్పనాధికారిణి అన్నారు. ఎన్నికల కోడ్ సందర్భం గా చాలా విరామ తర్వాత జాబ్ మేళా ఏర్పాటు చేయడం జరిగింది .అయినప్పటికీ అభ్యర్థులు చాలా మంది పాల్గొని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవడం సంతోషం గా ఉంది.ఇకపై ప్రతి నెల జాబ్ మేళా ఏర్పాటు చేసి అందరికీ ఉద్యోగాలు వచ్చేలా కృషి చేస్తాం. తక్కువ టైమ్ లో జాబ్ మేళా ను ఏర్పాటు చేసినా, విశేషం గా వార్తను ప్రచురించిన పాత్రికేయ మిత్రులకు ప్రత్యేక ధన్యవాదాలు . ఉద్యోగాలు అందుకున్న నిరుద్యోగులు ఆనందానికి అవధులు లేకుండా పోయాయి. ఎన్నో ఉద్యోగాలకు ఎంతో డబ్బు వెచ్చించి ఉపయోగాలు లేకుండా పోయాయని ఈరోజు ఎంప్లాయిమెంట్ అధికారి విజేత రెండు రోజులుగా ప్రకటనల ద్వారా తెలియజేయడంతో ముందుగానే శనివారం ఐడీఓసి కార్యాలయానికి చేరుకొని ఉద్యోగానికి అర్హత సాధించి ఉద్యోగాలను పొందడం చాలా ఆనందంగా ఉందని ఈ విధంగా ఉద్యోగ అవకాశాలు కల్పించినందుకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఉపాధి శిక్షణ శాఖ జిల్లా అధికారి వేల్పుల విజేతకు కృతజ్ఞతలు తెలిపారు. తమకు ఇలాంటి మంచి అవకాశం వచ్చిన దానిని వినియోగించు కుంటామని మాలాంటి వాళ్లు అనేకమంది నిరుద్యోగులుగా ఎన్నో ఇబ్బందులు పడుతున్నారు. వారికి కూడా మాలాగా అవకాశం కల్పించాలని మాకు ఈ అవకాశం కల్పించిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎంప్లాయ్మెంట్ ఆఫీసర్ వేల్పుల విజేత కు కృతజ్ఞతలు తెలిపారు.

## కమ్యూనిటీ హాల్ ను సందర్శించిన ఏరియా జనరల్ మేనేజర్



కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్ న్యూస్)– కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం. షాలేం రాజు రామవరం కమ్యూనిటీ హాల్ సుమారు రూ 25 లక్షల ఖర్చుతో జరుగుతున్న సివిల్ మరమ్మతుల పనులను సంబంధిత అధికారులతో శనివారం తనిఖీ చేయడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రామవరం కమ్యూనిటీ హాల్ లోని పనులను త్వరితగతిన పూర్తిచేసి ఉద్యోగులకు వారి వివాహ, ఇతర ఫంక్షన్ కార్యక్రమాలకు అలాట్మెంట్ చేయుటకు సిద్ధపరచాలన్నారు. అలాగే సి.ఆర్.పి క్యాంపు లోని పాత కమ్యూనిటీ హాల్ కూడా సివిల్ మరమ్మతుల పనులు చేసి ఉద్యోగులకు వినియోగకరంగా ఉండేలా చూడాలని సంబంధిత అధికారులకు ఆదేశించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్.ఓ.టు జిఎం జీవి.కోటిరెడ్డి, ఎజిఎం (సివిల్) సిహెచ్.రామకృష్ణ, అధికారులు మధుకర్, రాజారాం, ఏరియా సెక్యూరిటీ ఆఫీసర్ బి శ్రీనివాస్ సివిల్ సూపర్వైజర్ , సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు.

# బెల్ట్ క్లీనింగ్ కాంట్రాక్ట్ కార్మికులను సెమీ స్కిల్డ్ వర్కర్లుగా గుర్తించాలి

**– పిఎఫ్ లెక్కలు చూపాలి**
**–కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ నాయకులు అంగోత్ మంగీలాల్**



మణుగూరు, సూర్య(మేజర్ న్యూస్)– సింగరేణి వ్యాప్తంగా కోల్ హ్యాండ్లింగ్ ప్లాంట్లలో పనిచేస్తున్న బెల్ట్ క్లీనింగ్ కాంట్రాక్ట్ కార్మికులను సెమీ స్కిల్డ్ వర్కర్లుగా గుర్తించాలని వేతన పెంపుకు చర్యలు చేపట్టాలని, సింగరేణిలో పనిచేస్తున్న అన్ని విభాగాల కాంట్రాక్ట్ కార్మికులకు సంబంధించిన కోల్ మైన్స్ ప్రావిడెంట్ ఫండ్ (సిఎంపిఎఫ్) 2024 మార్చి 31 వరకు జమ వివరాల లెక్కలు చూపాలని కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ నాయకులు అంగోత్ మంగీలాల్ కోరారు. దీనిలో భాగంగా సింగరేణి కాలరీస్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (ఐఎఫ్టియు) ఆధ్వర్యంలో సింగరేణి సివిల్ జిఎం టి సూర్యనారాయణ కి కొత్తగూడెం హెడ్ ఆఫీస్లో ఆయన కార్యాలయంలో వినతి పత్రం అందజేసినట్లు మంగీలాల్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోల్ హ్యాండ్లింగ్ ప్లాంట్లలో పనిచేస్తున్న బెల్ట్ క్లీనింగ్ ప్రక్రియ నైపుణ్యతతో కూడినదని యాజమాన్యం సానుకూలంగా స్పందించి బెల్ట్ క్లీనింగ్ కాంట్రాక్ట్ కార్మికులను సెమి స్కిల్డ్ వర్కర్లుగా గుర్తించాలని కోరారు. అదేవిధంగా సింగరేణి వ్యాప్తంగా అన్ని గనులు డిపార్ట్మెంట్లో పనిచేస్తున్న అన్ని విభాగాల కాంట్రాక్ట్ కార్మికులకు సంబంధించిన 2024 మార్చి 31 వరకు సీఎం పిఎఫ్ లెక్కలను చూపాలని కోరారు. ప్రమాదవశాత్తు ఎవరైనా కాంట్రాక్ట్ కార్మికులు గాయాల పాలైతే వారికి మెరుగైన వైద్యంతో పాటు వారు కోలుకుని తిరిగి విధులకు హాజరయ్యేంతవరకు వారిని కంపెనీ ఆదుకోవాలని, ప్రతి నెల 7వ తేదీ కల్లా కాంట్రాక్ట్ కార్మికులకు వేతనాలు యాజమాన్యమే నేరుగా చెల్లించే విధంగా తగు చర్యలు చేపట్టాలని ఆ వినతి పత్రంలో యాజమాన్యాన్ని కోరినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో గోదావరిలోయ బొగ్గు గని కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి యస్డి నాసర్ పాషా, బెల్ట్ క్లీనింగ్ కాంట్రాక్ట్ కార్మికులు పాల్గొన్నారు.

## డాక్టర్ రవి, ఇబ్రహీం ఆధ్వర్యంలో భట్టి జన్మదిన వేడుకలు

ఇల్లందు, సూర్య (మేజర్ న్యూస్) –తెలంగాణ రాష్ట్రం ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క జన్మదిన వేడుకలను కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ రవి, అఖిలభారత పంచాయతీ పరిషత్ ఇల్లందు నియోజక వర్గ చైర్మన్ మహమ్మద్ ఇబ్రహీం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి భట్టి విక్రమార్కకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతు ప్రతిపక్ష నేతగా అసెంబ్లీలో పేదల సమస్యల ప్రజా గొంతుకగా ప్రభుత్వంపై పోరాడిన మల్లు బట్టి విక్రమార్క సీఎల్పీ నేతగా పార్టీని కేంద్రంలో రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి తెచ్చేందుకు తనదైన పాత్ర పోషించారన్నారు. పీపుల్స్ మార్చ్ పేరుతో సుదీర్ఘ పాదయాత్ర చేసి ప్రజల కష్టాలు తెలుసుకుంటూ ప్రజల్లో కాంగ్రెస్ పార్టీపై నమ్మకాన్ని పెంచడంతో పాటు ఇటు పార్టీ శ్రేణుల్లో కూడా ఉత్సాహాన్ని కల్పించి కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకొచ్చిన కార్యసాధకుడన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు పసిక తిరుమల్, అన్నం సత్యనారాయణ, ముత్యాల లక్ష్మణ్, కంది సదానందం, ధారావత్ కృష్, రవి నాయక్, వెంకటనారాయణ, సాయి,ముత్యాల రవి, తదితరులు పాల్గొన్నారు.



